




teenmaardesk@gmail.com

# తీన్మార్

నేటి వాస్తవాలు...  తెలుగు దిన పత్రిక


## ఈశన్య రాష్ట్రాలలో బహుళ ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

రూ. 55,600 కోట్లు కేటాంపు



2 లో..


ములుగు | సంపుటి : 02 | సంచిక : 325 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 10 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.






# సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఫేక్

తాము ఇప్పటి వరకు ఏ తేదీలనూ ప్రకటించలేదని స్పష్టం చేసిన ఈసీ

సోషల్ మీడియా వేదికలపై షేర్ అవుతోన్న షెడ్యూల్ మెసేజ్ నకిలీది అని స్పష్టం

మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటిస్తాం : సీఈసీ

2




# అభివృద్ధికి అడ్డుపడితే.. నగర బహిష్కరణే..

హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వందేళ్లు గొప్ప నగరంగా ఉండేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

**హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడుతున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ఫ్లైఓవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.**



హైదరాబాద్, మార్చి 09 (తీన్మార్ న్యూస్): కొడంగల్‌లో చేదు అనుభవం ఎదురైనా మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేశా, ఎల్బీనగర్ నియోజకవర్గం నాకు 30 వేల మెజార్టీ ఇచ్చి ప్రజా గొంతుకను చేసింది. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా నా గుండె వేగం పెరుగుతుంది. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది నా బంధువులు, ఆత్మీయ-ులే ఉన్నారు. హైదరాబాద్‌లో జనాభా పెరుగుతోంది. వారి అవసరాలకు తగ్గట్టు కృష్ణా జలాలు పెంచాం. మెట్రో రైలును విస్తరిస్తూ ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ తీసుకెళ్తాం. ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో రాబోతోంది. పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని

మిగతా 2 లో




## గుట్టలు, కొండలు, రోడ్లు, వెంచర్ భూములకు రైతు బంధు కట్

రైతు బంధుపై కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం

ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తీన్మార్ బ్యూరో, మార్చి 09 (తీన్మార్ న్యూస్): రైతు బంధుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లు గుట్టలు, కొండలు, రోడ్లు, వెంచర్ వేసిన భూములకు రైతు బంధు ఇవ్వకూడదని డిసైడ్ అయినట్లు ప్రటించారు. యాసంగి రైతు బంధు గతంలో ఉన్న వివరాల ప్రకారమే ఇస్తున్నామని తెలిపారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు సాయం నాలుగు నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలదేని

మిగతా 2 లో



## పెద్దల చేతుల్లో పేదల భూములు?

నిబంధనలకు విరుద్ధంగా అస్సైండ్ భూముల క్రయవిక్రయాలు?

పేదల అవసరాలను ఆసరా చేసుకుని పెద్దలు కొల్లగొట్టిన అస్సైండ్ భూములు?

శాయంపేట మార్చి 09(తీన్మార్ న్యూస్)బీ శాయంపేట మండల పరిధిలో పెద్దల చేతిలో ఉన్న పేదల అసైన్మెంట్ భూములను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మారపెల్లి క్రాంతి కుమార్ బహుజన సంక్షేమ సంఘం (బి ఎస్ ఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు వారి జీవన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి గత ప్రభుత్వాలు అసైన్మెంట్ భూములను ఇవ్వడం జరిగింది, ఈ భూములను వారి వారసత్వంగా ఉపయోగించాల్సిందే తప్ప

మిగతా 2 లో



## హరాశ్ రావు వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఉద్యోగ సంఘాలు

ఉద్యోగుల జీతాలపై కోపమెందుకంటూ విమర్శించిన తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్

హరీశ్ రావు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించిన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షౌకత్ అలీ

తెలంగాణ బ్యూరో, మార్చి 09 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఉ ద్యోగులపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఏసీల్లో ఉండే ఉ ద్యోగులకు ముందుగా జీతాలు ఇస్తున్నారని అన్నారు. దీంతో హరాశ్ రావు వ్యాఖ్యలపై ఉద్యోగ సంఘాలు తీవ్రంగా స్పందించాయి. తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర మర్చిపోవద్దని చెప్పారు. రైతులు దేశానికి వెన్నుముక

మిగతా 2 లో

## 21 శాతం ఫిట్ మెంట్ తో ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించిన ప్రభుత్వం

జూన్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం

53071 మంది ఉద్యోగులకు మేలు జరగనున్నట్లు అంచనా



హైదరాబాద్, మార్చి 09 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ ఉ ద్యోగులకు శుభ వార్త తెలిపింది. 21 శాతం ఫిట్ మెంట్ తో ఆర్టీసీ ఉద్యోగులకు

మిగతా 2 లో

## మార్చి 14 నుంచి 17 వరకు గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహెూత్సవ్ :కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 09 (తీన్మార్ న్యూస్): భారతదేశం అంటే సంస్కృతి, ఆధ్యాత్మిక శక్తి అని కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి

మిగతా 2 లో

## తెలంగాణ ఐటీఐలలో టాటా గ్రూప్ స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు ఒప్పందం

2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు




.. వివరాలు 2లో




## రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఘరానా మోసం

ఏకంగా రూ.2.80 కోట్లు కాజేసిన మేనేజర్లు

పరారీలో ఉన్న బ్యాంక్ మేనేజర్ల కోసం గాలింపు చర్యలు

కొత్త మేనేజర్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఘటన

.. వివరాలు 2లో

# సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఫేక్

న్యూ ఢిల్లీ, మార్చి 09 (తీన్మార్ న్యూస్): భారత దేశ వ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నాయి. అధికారంలో ఉన్న ప్రభుత్వాల నుంచి మొదలుపెట్టి విపక్షాల వరకూ అందరి చూపు ఈసీవైపే. ఈ తరుణంలో ఈసీ పేరుతో ఓ షెడ్యూల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ తో పాటు నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ తేదీ, ఫలితాలు ఇలా అన్ని తేదీలూ ఉన్నాయి. దీంతో నాలుగు రోజుల్లో షెడ్యూల్ విడుదల అవుతుందనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 12న నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. నామినేషన్ల స్వీకరణకు ఈ నెల 28 వరకూ గడువు ఇచ్చారు. అలాగే వచ్చే నెల 19న పోలింగ్ జరగబోతోంది. మే 22న కౌంటింగ్ జరిగి ఫలితాలు ప్రకటిస్తారు. మే 30న కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. ఈ మేరకు వచ్చిన షెడ్యూల్ పై రాజకీయ పార్టీల్లో నిజమా కాదా అనే చర్చ జరుగుతోంది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం స్పష్టత ఇచ్చింది. సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న షెడ్యూల్ పై ఈసీ స్పందించింది. లోక్ సభ ఎన్నికల సంబంధించి వాట్సాప్ గ్రూపుల్లో ఓ ఫేస్ మెసేజ్ సర్కులేట్ అవుతోందని ఈసీ తెలిపింది. ఈ ప్రకటనపై




కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. తాము ఇప్పటి వరకు ఏ తేదీలనూ ప్రకటించలేదని, వాట్సాప్ సహా ఇతర సోషల్ మీడియా వేదికలపై షేర్ అవుతోన్న షెడ్యూల్ మెసేజ్ నకిలీది అని స్పష్టం చేసింది. ఇలాంటి ఫేక్ సందేశాలను ఇతరులకు పంపించే ముందు ధ్రువీకరించుకోవాలని సూచించింది. కాగా, మార్చి 12 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని ఎన్నికల సంఘం పేరుతో ఓ షెడ్యూల్ షేర్ అవుతోంది. మార్చి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 19న పోలింగ్, మే 22న ఓట్ల లెక్కింపు, మే 30న ప్రభుత్వ ఏర్పాటు అని ఆ ఫేక్ షెడ్యూల్‌లో ఉంది. అసెంబ్లీ లేదా లోక్ సభ ఎన్నికలను ప్రకటించే సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తారు.

## అభివృద్ధికి అడ్డుపడితే.. నగర బహిష్కరణే..

**మొదటి పేజీ తరువాయి**

చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఈ నేపథ్యంలో మూసీ నది మురికి కూపంగా మారడంతో జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. హైదరాబాద్‌లో మూసీ కాలుష్యం నల్గొండ జిల్లాలోని 50 వేల ఎకరాలను కలుషితం చేస్తోంది. వైబ్రంట్ తెలంగాణ 2050కి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం, మాస్టర్ ప్లాన్ అందగానే ప్రజాభిప్రాయ సేకరణ చేస్తాం. ఔటర్ రింగురోడ్డు, విమానాశ్రయం కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. వాటితో ఎన్నో కంపెనీలు రావడంతో తెలంగాణకు మంచి గుర్తింపు వచ్చింది. రాబోయే వందేళ్లు గొప్ప నగరంగా ఉండేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్)తో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుంది అని సీఎం తెలిపారు. వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా పైవంతెన ఇవాళ్టి నుంచి అందుబాటులోకి వచ్చింది.

## గుట్టలు, కొండలు, రోడ్లు, వెంచర్ భూములకు రైతు బంధు కట్

**మొదటి పేజీ తరువాయి**

చెప్పారు.ఒక్కోసారి రైతు బంధు ఐదు నెలల పాటు పంపిణీ చేశారని గుర్తు చేశారు. రైతు బంధు రాని వారికి నెలఖారులోగా డబ్బులు జమ చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. త్వరలోనే రైతు భరోసా తీసుకొచ్చి అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరేలా చేస్తామన్నారు. అలాగా తెలంగాణలోని ప్రతి మహిళను మహాలక్ష్మిగా చూసుకుంటామన్నారు. మార్చి 12న మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ప్రకటించారు.మహిళలు చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రభుత్వం తరపున మహిళ సంఘాలకు అండగా ఉంటామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని భట్టి ఆరోపించారు. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇస్తే బీఆర్ఎస్ నేతలు విరమర్శస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని చెప్పారు. కాగా రైతు బంధు సంబంధించి చెల్లింపులు కొనసాగుతోన్నాయి. అయితే గత కొన్నేళ్లుగా రైతు బంధు నిధులు అనర్హులకు అందాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లింది. ముఖ్యంగా సినీ, రాజకీయ, వ్యాపారవేత్తలకు కూడా రైతు బంధు ఇచ్చారు. కానీ కౌలుకు తీసుకుని కష్టపడే రైతులకు మాత్రం రైతు బంధు ఇవ్వలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఈ కౌలు రైతుల కష్టాలకు రైతు బందు ద్వారా ఏ విధంగా న్యాయం చేయబోతుందో వేచి చూడాల్సిందే.

## పెద్దల చేతుల్లో పేదల భూములు?

**మొదటి పేజీ తరువాయి**

అమ్మడానికి వీలు లేదు, కానీ పేద ప్రజల యొక్క అవసరాలను ఆసరా చేసుకుని ఈ ప్రాంతంలో ఉన్న కొంతమంది పెద్దలు అతి తక్కువ ధరలకు పి ఓ టి యాక్ట్ కు విరుద్ధంగా కొనుగోలు చేసి నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు కూడా చేసుకోవడం జరిగింది.

ఇది పూర్తిగా చట్టానికి విరుద్ధం అని తెలిసినా రెవెన్యూ శాఖ లంచాలకు ఆశపడి పెద్దలకు ఆ భూములను అప్పజెప్పడం జరిగింది. చట్ట ప్రకారం ఈ భూమిని అమ్మినట్లయితే ఈరోజుకు ఆ అసైన్మెంట్ దారుడి యొక్క కుటుంబ పరిస్థితి నిరుపేదగా ఉంటే తిరిగి వారికే కేటాయించాలి లేదా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. కాబట్టి తక్షణమే మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అసైన్మెంట్ భూముల పై విచారణ జరిపించి ప్రభుత్వ, అసైన్డ్ భూములను కాపాడాలని ఈ సందర్భంగా అన్నారు. లేనిపక్షంలో భూ కబ్జాదారుల పైన, వారికి సహకరించిన అధికారుల పైన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## హరీశ్ రావు వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఉద్యోగ సంఘాలు

**మొదటి పేజీ తరువాయి**

ఇందులో సందేహం లేదన్నారు. కానీ ఉద్యోగులను అలా అనడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తుంటే హరీశ్ ఎందుకంత కోపమని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీటీఏ) విమర్శించింది. హరీశ్ రావు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షౌకత్ అలీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన హరీశ్ రావుకు ఒకటో తారీఖు జీతాలు ఇస్తారని తెలియదా అని ప్రశ్నించారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు నిరసనగా నల్లబ్యాడ్జీలుతో నిరసన తెలుపుతామని చెప్పారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి స్పందించారు. 35 రోజుల వేతనాలను పక్కనపెట్టి సకల జనుల సమ్మెలో పాల్గొన్నామని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. హరీశ్ రావు ఉద్యోగులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోందని ఉద్యోగులపై హరీష్ రావు అక్కసు వెళ్ళగక్కడాన్ని అదిలాబాద్ ఉద్యోగుల సంఘం సునీల్ చౌహన్ అన్నారు. హరీశ్ రావు ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మార్చి 14 నుంచి 17 వరకు గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్ :కిషన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

కొనియాడారు. భారత్ స్ఫూర్తితో యావత్ ప్రపంచం ప్రభావితం అవుతోందని, ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. మార్చి 14 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో కేంద్ర పర్యటకశాఖ, హార్ట్‌ఫుల్‌నెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్న గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్ ను పురస్కరించుకొని మీడియాతో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక మహోత్సవాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని, 16న జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాజరవుతారని తెలిపారు. ముగింపు రోజు 17న ప్రపంచ ప్రఖ్యాత గురువులతో సమాలోచనలు జరుగుతాయని చెప్పారు. భారతదేశం హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలకు పుట్టినిల్లు.. ఇవి ప్రపంచమంతా విస్తరించడం ద్వారా శాంతిని బోధిస్తున్నాయన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డి పటేల్ (దాజీ), త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద పాల్గొన్నారు.

## ఈ నెల 12న భేటీ కానున్న తెలంగాణ కేబినెట్

తీన్మార్ బ్యూరో మార్చి 09 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రిమండలి ఈ నెల 12న భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మహిళలకు రూ.2,500 పథకంపై చర్చించే అవకాశం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు, నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకాలను ఆమోదించనున్నట్లు సమాచారం. ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు రావొచ్చని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంత్రివర్గం పలు సంక్షేమ పథకాలపై కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. మేడిగడ్డ కుంగుబాటుపై విజిలెన్స్ సిఫార్సుల మేరకు క్రిమినల్ కేసుల నమోదు లేదా విశ్రాంత జడ్జిలతో విచారణ అంశంపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## బాబు మోహన్ పోటీపై క్లారిటీ ఇచ్చిన కేఏ పాల్

### ఏ పార్టీతో అయినా పొత్తు పొట్టుకోడానికి సిద్ధంగా ఉన్నాం : కేఏ పాల్



హైదరాబాద్, మార్చి 09 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీలు పొత్తులపై ఫోకస్ చేస్తున్నాయి. ఏపీలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించింది. టీడీపీ, జనసేన ఇప్పటివరకూ పొత్తులో ఉండగా తాజాగా బీజేపీ చేరికతో మూడు పార్టీలు కలిసి ఎన్నికలు వెళుతున్నాయి. లోక్ సభ ఎన్నికలకుగానూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సొంతంగా బరిలోకి దిగుతోంది. బీఆర్ఎస్, బీఎస్పీలు కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నాయి. బీజేపీ ఇదివరకే 9 మంది అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల కసరత్తులో దూకుడు పెంచింది. త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ కీలకబషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో కెఏ పాల్ ప్రెస్ మీట్లో మాట్లాడుతూ ఏపీలో ఎవరితో పొత్తు లేకుండా అన్ని స్థానాలలో పోటీ చేస్తామని సంచలన ప్రకటన చేశారు. వైజాగ్ పార్లమెంట్ స్థానం నుండి తాను పోటీ చేస్తున్నానని కేఏ పాల్ ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా తాము అడ్డుకుంటామని, అందుకు ఏ స్థాయికైనా వెళ్లి పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీతో అయినా పొత్తు పొట్టుకోడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇటీవల ప్రజాశాంతి పార్టీలో చేరిన మాజీ మంత్రి బాబు మోహన్ వరంగల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారని కేఏ పాల్ వెల్లడించారు. ప్రజాశాంతి పార్టీ నేత బాబు మోహన్ బీజేపీపై ఆరోపణలు చేశారు. బీజేపీ తనను గత 5సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేయించుకుని వాడుకుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తానన్న రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ బీజేపీ పరిశీలన లిస్టులో తన పేరు లేకుండానే కేంద్రానికి పంపారని బాబు మోహన్ తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దేశం బాగుపడాలని నిరంతరం ప్రజాసేవలో ఉంటున్న కేఏ పాల్ తో కలసి పనిచేయాలని భావించి ప్రజాశాంతి పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. కేఏ పాల్ నేతృత్వంలో పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి, దేశానికి, రాష్ట్రానికి ఆయన సేవలు అందే విధంగా కృషి చేస్తానని బాబు మోహన్ పేర్కొన్నారు.

## ఈశన్య రాష్ట్రాలలో బహుళ ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూ ఢిల్లీ, మార్చి 09 (తీన్మార్ న్యూస్): దక్షిణాసియా మరియు తూర్పు ఆసియాలోని భారతదేశ భాగస్వాములతో వాణిజ్యం మరియు పర్యాటక సంబంధాలను ఉపయోగించుకోవడానికి ఈశాన్య బలమైన కారిడార్‌గా ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్‌లలో దాదాపు 55,600 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను శనివారం ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ విషయం చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో జరిగిన బహిరంగ సభలో ఈ ప్రాజెక్టులను ప్రారంభించారు. శనివారం ఆవిష్కరించబడిన ప్రాజెక్టులు రైలు, రోడ్డు, ఆరోగ్యం, గృహనిర్మాణం, విద్య, సరిహద్దు మౌలిక సదుపాయాలు, ఐటీ, విద్యుత్ మరియు చమురు మరియు గ్యాస్ రంగాలకు సంబంధించినవి. మిస్టర్ మోడీ సెల టన్నెల్‌ను దేశానికి అంకితం చేశారు మరియు సుమారు 10,000 కోట్ల రూపాయల విలువైన %ఖచీహూ×% పథకాన్ని ప్రారంభించారు. %ఖచీహూ×% పథకం పూర్తిగా భారత ప్రభుత్వంచే నిధులు సమకూరుస్తుంది మరియు మొత్తం 8 ఈశాన్య రాష్ట్రాలను కవర్ చేస్తుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, %ఖచీహూ×% పథకం పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈశాన్య ప్రాంత ఆర్థిక వృద్ధికి, అభివృద్ధికి తోడ్పడదని అన్నారు. అష్ట లక్ష్మి దర్శనానికి అనుగుణంగా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ అన్నారు. ఈశాన్య ప్రాంతంలో తమ ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసిన పనిని కాంగ్రెస్‌కు 20 ఏళ్లు పట్టేదని ప్రధాని అన్నారు. ఈశాన్య ప్రాంతంలో పరిశ్రమల విస్తరణ తదుపరి దశ అభివృద్ధి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్‌ప్రదేశ్‌లలో దాదాపు 55,600 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శనివారం ఐజి పార్క్ ఇటానగర్ నుండి ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేస్తూ మోదీ ఈ విషయం చెప్పారు. ఈశాన్య భారతదేశంలో గత 10 ఏళ్లలో తమ ప్రభుత్వం వివిధ ఆధునిక మౌలిక సదుపాయాలను విస్తరించిందని, దాదాపు డజను శాంతి ఒప్పందాలు అమలు చేశామని, ఈ ప్రాంతంలోని అనేక సరిహద్దు సమస్యలను పరిష్కరించామని ఆయన చెప్పారు. ఆయన సెల టన్నెల్‌ను జాతికి అంకితం చేశారు మరియు ఈ సందర్భంగా సుమారు 10,000 కోట్ల రూపాయల విలువైన %ఖచీహూ×% పథకాన్ని ప్రారంభించారు. 10,000 కోట్ల రూపాయల %ఖచీహూ×% పథకం ఈ ప్రాంతానికి పెట్టుబడులు మరియు ఉద్యోగాల కోసం కొత్త అవకాశాలను తీసుకువస్తుందని, దీనిని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని కోరారు. దక్షిణ మరియు ఆగ్నేయాసియాతో ఆర్థిక మరియు సాంస్కృతిక సంబంధాలకు ఈ ప్రాంతాన్ని బలమైన లింక్ అని మోదీ పేర్కొన్నారు. దాదాపు 825 కోట్ల రూపాయలతో నిర్మించిన సెలా టన్నెల్ ప్రాజెక్టు ఇంజినీరింగ్ అద్భుతమని మోదీ అన్నారు. ఈ సొరంగం అరుణాచల్ ప్రదేశ్‌లోని బలిపర-చారిదూర్-తవాంగ్ రోడ్‌లో సెలా పాస్ మీదుగా తవాంగ్‌కు అన్ని వాతావరణ కనెక్టివిటీని అందిస్తుంది అని ప్రధాన మంత్రి చెప్పారు. ఈ సొరంగం ఈ ప్రాంతంలో వేగవంతమైన మరియు సమర్థవంతమైన రవాణా మార్గాన్ని అందించడమే కాకుండా దేశానికి వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని ఆయన అన్నారు. సెల టన్నెల్‌కు 2019 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

నేటి 55,000 కోట్ల రూపాయల ప్రాజెక్టుల గురించి మాట్లాడిన ప్రధాన మంత్రి, అరుణాచల్ ప్రదేశ్‌లోని 35,000 వేల కుటుంబాలు వారి పక్కా గృహాలు, అరుణాచల్ మరియు త్రిపురలోని వేలాది కుటుంబాలకు పైపుల ద్వారా నీటి కనెక్షన్లు మరియు ఈ ప్రాంతంలోని అనేక రాష్ట్రాలకు కనెక్టివిటీ సంబంధిత ప్రాజెక్టులను పొందాయని అన్నారు. ఈశాన్య రాష్ట్రాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమం మిషన్ పామ్ ఆయిల్‌ను ప్రధాన మంత్రి హైలైట్ చేశారు మరియు ఈ మిషన్ కింద మొదటి ఆయిల్ మిల్లును శనివారం ప్రారంభించడం జరుగుతుందని తెలియజేసారు. ఇది ఎడిబుల్ ఆయిల్ రంగంలో భారతదేశాన్ని ఆత్మనిర్భర్‌గా మారుస్తుందని, రైతుల ఆదాయాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. ఈశాన్య ప్రాంతంలోని మహిళల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వ ప్రాధాన్యతను వెల్లడిస్తూ, నిన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్ ధరలపై 100 రూపాయల తగ్గింపును ప్రధాని ప్రస్తావించారు. పౌరులకు కుళాయి నీటి కనెక్షన్లను అందుబాటులోకి తెచ్చేందుకు చేసిన విశేషమైన కృషికి అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి బృందాన్ని కూడా ఆయన అభినందించారు. అరుణాచల్, ఈశాన్య రాష్ట్రాలు అనేక అభివృద్ధి పరామితులలో ముందున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఘరానా మోసం

హైదరాబాద్, మార్చి 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలోని రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఘరానా మోసం బయటపడింది. బ్యాంక్ మేనేజర్లు భారీ మోసానికి పాల్పడ్డారు. లక్ష కాదు రెండు లక్షలు కాదు, ఏకంగా రూ.2.80 కోట్లు కాజేశారు. ఖాతాదారులకు తెలియకుండా వారి డాక్యుమెంట్లు తీసుకుని మేనేజర్లు ఘరానా మోసం చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పరారీలో ఉన్న బ్యాంక్ మేనేజర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గతంలో షేక్ సైదులు, గంగ మల్లయ్యలు రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో బ్యాంక్ మేనేజర్లుగా పని చేశారు. ఖాతాదారులకు తెలియకుండా డాక్యుమెంట్లు తీసుకుని ఈ ఇద్దరు లోన్ అప్లై చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఏకంగా 19 మంది పేర్లపై లోన్లు తీసుకున్నారు. లోన్ అమౌంట్‌ను భార్య, కొడుకు ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. ఖాతాదారులకు తెలియకుండా ఏకంగా రూ.2.80 కోట్లు ఇద్దరు మేనేజర్లు కాజేశారు. రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌కు కొత్త మేనేజర్ రావడంతో షేక్ సైదులు, గంగ మల్లయ్యలు చేసిన మోసం బయటపడింది. వెంటనే కొత్త మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మేనేజర్లు షేక్ సైదులు, గంగ మల్లయ్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలిసిన మేనేజర్ షేక్ సైదులు, అతడి భార్య సుష్మ, కొడుకు పీరయ్య పరార్ అయ్యారు. మరో మేనేజర్ గంగ మల్లయ్య కూడా పరారీలో ఉన్నాడు. వీరికోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తెలంగాణ ఐటీఐలలో టాటా గ్రూప్ స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు ఒప్పందం

తీన్మార్ బ్యూరో మార్చ్ 09 (తీన్మార్ న్యూస్): సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనుంది టాటా టెక్నాలజీస్ లిమిటెడ్. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్న టాటా టెక్నాలజీస్ 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహిస్తుంది. ఈ 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేస్తోంది ప్రభుత్వం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు.

## 21 శాతం ఫిట్ మెంట్ తో ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించిన ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

పీఆర్సీ ప్రకటించింది. ఈ నిర్ణయంతో 53071 మంది ఉద్యోగులకు మేలు జరగనుంది. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం పైన ఏటా రూ 418.11 కోట్ల మేర భారం పడనుంది. ఈ నిర్ణయం జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ నిర్ణయం పైన ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2017లో కేసీఆర్ ప్రభుత్వం నాడు 16 శాతం పీఆర్సీ ఇచ్చింది. అప్పటి నుంచి పీఆర్సీ ప్రకటించలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అందులో భాగంగానే ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ ఇవ్వాలని డిసైడ్ అయినట్లు వివరించారు. ఇప్పుడు తీసుకున్న నిర్ణయం మేరకు టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు కొత్త పీఆర్సీ జూన్ నుంచి అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసినట్లు గుర్తు చేసారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మహాలక్ష్మి స్కీమ్ విజయవంతంగా నడుస్తుందని మంత్రి పొన్నం వివరించారు. మరో నాలుగు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానుంది. ఈ ఎన్నికలను రేవంత్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మెజార్టీ సీట్లలో గెలుపే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఇప్పుడు ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ పైన నిర్ణయం తీసుకున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# భారత దౌత్యనీతికి సవాళ్లు


ఇరుదేశాల మిలిటరీ సంబంధాలు పునరుద్ధరించాలని చెప్పడం ద్వారా అమెరికా, చైనా తమ మధ్య అంతరం తగ్గిందన్న సంకేతాన్ని పంపాయి. అమెరికా దగ్గరవుతున్న నేపథ్యంలో రష్యా మనకు దూరమవుతున్నట్లు గతేడాది కొన్ని అపోహలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, రష్యాతో మన సంబంధాలు గాఢమైనవి. పైగా... తాజాగా భారత్, రష్యా సంబంధాల్లో సరికొత్త అధ్యాయం మొదలైన భావన కలిగింది. రష్యా, చైనా, అమెరికా మధ్య సంబంధాలు బహుముఖమైనవి మాత్రమే కాదు, సంక్లిష్టమైనవి కూడా. ఈ మూడింటి మధ్య సంబంధాల్లో వచ్చే మార్పుల ప్రభావం భారత్‌పై కచ్చితంగా ఉంటుంది. ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం విషయంలో భారత్ అటు రష్యాపైనా, ఇటు అమెరికాపైనా ఆధారపడి ఉంది. కానీ, అగ్రదేశాల సరసన నిలవాలన్న భారత ఆకాంక్ష నెరవేరాలంటే దేశ సైనిక సామర్థ్యం ఇతరులపై ఆధారపడేలా ఉండరాదు. భారతదేశం గొప్ప ఆత్మవిశ్వాసంతో 2024 లోకి అడుగుపెట్టింది. కొత్త ఏడాది తొలి వారంలోనే ఆదిత్య-ఎల్1 విజయవంతంగా సూర్యుడి హాలో కక్ష్యలో ప్రవేశించడం, ఉత్తర అరేబియా సముద్రంలో పైరేట్లను తరిమికొట్టేందుకు భారత నేవీ నాటకీయమైన తీరులో ఆపరేషన్లు చేపట్టడం, అన్నీ శుభసూచనలే. 2023-24లో జీడీపీ వృద్ధి రేటు ఆరోగ్యకరమైన రీతిలో దాదాపు 7.3 శాతం వరకూ ఉండవచ్చునని జాతీయ గణాంక శాఖ ప్రకటించిన విషయమూ సంతోషకరమైన సమాచారమే. అన్నింటికీ మించి భారత్ విజయాలను గుర్తిస్తూ, చైనా వార్తా పత్రిక 'గ్లోబల్ టైమ్స్' ఒక కథనమూ ప్రచురించింది. భారత్ చాలా వేగంగా సామాజిక, ఆర్థిక వృద్ధి సాధిస్తోందని ఇందులో అభిప్రాయపడింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వ్యూహాత్మక శక్తిగా భారత్ ఎదుగుతోందని కొనియాడింది. అయితే, ఈ విజయాలను ఆస్వాదించే క్రమంలో మనం గత ఏడాది ఆఖరులో జరిగిన కొన్ని అవాంఛనీయ ఘటనల గురించి మరచిపోరాదు. అంతర్జాతీయ స్థాయిలోనే కాకుండా... ప్రాంతీయంగానూ ఇతర దేశాలతో మన సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేయగల ముఖ్యమైన సంఘటనలు అవి. వ్యూహాత్మక లక్ష్యాలను కాపాడుకోవడంలో, సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సత్తాను ప్రశ్నించే అవకాశమూ వీటికి ఉంది. భారత విదేశీ వ్యవహారాల విధానాన్ని స్థూలం గా పరిశీలిస్తే... అమెరికాకు దగ్గరవడం... అదే సమయంలో రష్యాకు నెమ్మదిగా దూరంగా జరగడం అని అనిపిస్తుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో భారత్ మౌనం వహించడం ఈ భావనకు మరింత బలం చేకూరుస్తోంది. అయితే సూక్ష్మస్థాయిలో అర్థం చేసుకోవాల్సిందేమిటి అంటే... భారత్ అటు రష్యాపైనా, ఇటు అమెరికాపైనా ఆధారపడిఉంది అని. ఇరు దేశాలూ మన మిలిటరీకి అవసరమైన ఆయుధాలు, టెక్నాలజీలు అందిస్తున్నాయి. ఈ పరిమితుల దృష్ట్యానే భారత్ తన వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని వ్యక్తం చేయలేకపోతోంది. మరీ ముఖ్యంగా పొరుగుదేశం చైనాను దృష్టిలో ఉంచుకున్నప్పుడు. అయితే 2023 చివరి నాటికి అంతర్జాతీయ వ్యవహారాల్లో పరిస్థితులు కొంచెం వేగంగా మారిపోయాయి. వాటి ప్రభావం ఈ ఏడాది మనపై కచ్చితంగా పడనుంది. నవంబరులో అమెరికా అధ్య క్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య శాన్‌ఫ్రాన్సిస్కోలో 'ఏపీఈసీ' సమావేశాల్లో కీలకమైన చర్చలు జరిగాయి. ప్రపంచంలోని రెండు అగ్రరాజ్యాల మధ్య ఏర్పడ్డ ప్రతిష్టంభన కొద్దిగా తొలగిన సూచనలు కనిపించాయి. ఇక డిసెంబరు చివరివారంలో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రష్యా వెళ్లి, ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సెర్గీ లావరోవ్‌తో సమావేశమయ్యారు. ప్రచ్ఛన్న యుద్ధ కాలం మాదిరిగానే రష్యాతో భారత్ తన సంబంధా లను దృఢతరం చేసుకునేందుకు నిబద్ధమై ఉందని జైశంకర్ రష్యా మంత్రి సెర్గీకి నొక్కి చెప్పినట్లు వార్తలొచ్చాయి. రష్యా, చైనా, అమెరికా మధ్య సంబంధాలు బహుముఖమైనవి మాత్రమే కాదు... చాలా సంక్లిష్టమైనవి కూడా. ఈ మూడింటి మధ్య సంబంధాల్లో వచ్చే మార్పుల ప్రభావం భారత్‌పై కచ్చితంగాఉంటుంది. ప్రపంచ స్థాయిలో మన ప్రస్థానాన్ని, దిశను మార్చేయగల శక్తి వీటి సొంతం. ఈ సంబంధాల్లోనూ అమెరికా- చైనా మధ్య ఉన్నవి మరింత కీలకం. బైడెన్, జిన్పింగ్ ఇటీవలి శిఖరాగ్ర సమావేశంసందర్భంగా కొన్ని అంశాలపై స్థూలంగా ఏకాభిప్రాయానికి రాగలి గారు. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలు ఇందుకు అడ్డు కాకపోవడం ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం. ఇరుదేశాల మిలిటరీల మధ్యసంబంధాలు పునరుద్ధరించాలని చెప్పడం ద్వారా అమెరికా, చైనారెండూ తమ మధ్య అంతరం తగ్గిందన్న సంకేతాన్ని పంపాయి. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-గాజా యుద్ధాలకు సమీప భవిష్యత్తులో ఒక అర్థవంతమైన పరిష్కారం లభించగలదన్న ఆశ సమీప భవి ష్యత్తులో కనబడని నేపథ్యంలో, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో దేశాలకు ఊరటనిచ్చే అంశమిది. స్థానిక పరిస్థితులు, ఉన్న పరిమితు లను దృష్టిలో ఉంచుకుని ఇరువురు నేతలు తమ మధ్య అంతరాలను పక్కనబెట్టి ఈ రకమైన రాజీకి వచ్చి ఉండవచ్చు. చైనా-అమెరికా మధ్య మిలిటరీ స్థాయిలో యుద్ధం లేదా చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకున్నా దాని విపరిణామాలు తీవ్రంగా ఉండేవి. కాబట్టి తాత్కాలికంగానైనా ఈ ఉపశమనం దక్కడం ముఖ్యమైన విషయం అవుతుంది. తైవాన్ విషయంలో ఇరు దేశాలు మెత్తపడిందేమీ లేకున్నా భారత్ దృష్టిలో మాత్రం చైనా-అమెరికా మధ్య వైరం కొంతైనా తగ్గడం ఎంతో కీలకమైంది. అమెరికా ఇండో-పసఫిక్ వ్యూహంలో భారత్ ప్రధాన భాగస్వామి అన్న అంచనా ఉంది. మరి చైనా- అమెరికా మధ్య సంబంధాలు మెరుగుపడటం భారత్‌కు ఏమైనా నష్టం చేకూరుస్తుందా? అవకాశమైతే ఉంది. పైగా ద్వైపాక్షిక స్థాయిలో ఇరు దేశాల మధ్య గత ఏడాది చివరిలో కొన్ని అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తమ పౌరుడు ఒకరిని చంపేందుకు భారత్ కుట్ర పన్నిందని అమెరికా ఆరోపించింది. ఈ కోణంలో చూస్తే భారత్ మీద అమెరికాకు కొంత అసంతృప్తి ఉన్నట్లు స్పష్టమవుతుంది. 1970లలో హెన్రీ కిసింజర్ అమెరికా విదేశాంగ మంత్రిగా ఉండగా, అప్పటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ చైనాతో సంబంధాలను మెరుగుపరచుకునే ప్రయత్నం చేశారు. ఇది కాస్తా భారత్, యునైటెడ్ సోవియట్ రిపబ్లిక్ మధ్య బంధాలు గట్టిపడేలా చేసింది. సోవియట్ వారసురాలిగా కొనసాగిన రష్యాతో ఆ సంబంధాలు ఇప్పటికీ కొన సాగుతున్నాయి. భారత త్రివిధ దళాలకు రష్యా ప్రధాన ఆయుధ సరఫరాదారుగా మారింది. అమెరికా దగ్గరవుతున్న నేపథ్యంలో రష్యా మనకు దూరమవుతున్నట్లు 2023లో కొన్ని అపోహలైతే ప్రచారంలోకి వచ్చాయి. అయితే, తాజాగా కూడా భారత్, రష్యా సంబంధాల్లో సరికొత్త అధ్యాయం ఒకటి మొదలు కానున్నట్లు తెలుస్తోంది. కాంక్షిస్తోంది. అలాగే అగ్రరాజ్యాల సరసన నిలవాలని కూడా ఆశిస్తోం ది.

# బీసీలకు సరైన రిజర్వేషన్లు ఇవ్వకుంటే ఊరుకునేది లేదు

- బోల్లేపల్లి లో రిలే నిరాహార దీక్ష
- రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో దీక్ష
- హాజరైన వివిధ కుల సంఘాల నాయకులు
- పోరాటానికి సై అన్న పరిటాల రవికుమార్ గౌడ్







భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): చట్టసభలతోపాటు అన్నింటితో అందరితో సమానంగా, జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నవ సంఘర్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో పరిటాల రవికుమార్ గౌడ్ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బోల్లేపల్లి గ్రామంలో రావి నారాయణరెడ్డి ఇంటి దగ్గర రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఉద్యమాలకు పురుడు పోసుకుని, ఎన్నో ఉద్యమాలు సాగించి ఎన్నో రకాల ఫలితాలు పొందినటువంటి ఉద్యమ నేత రావి నారాయణరెడ్డి స్వగ్రామం బోల్లేపల్లి నుండి ఈ నవ సంఘర్షణ కార్యక్రమంలో దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజాపతి, తెలంగాణ రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రామోజీ, పంజాల రాజ కుమారి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రావి నారాయణరెడ్డి మనవరాలు ప్రతిభా రెడ్డి, రవికుమార్ రెడ్డి బిసి కులాల రిజర్వేషన్ పోరాట దీక్ష కి సంఘీభావం తెలిపారు. పరిటాల రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జన గణన చేయకుండానే రిజర్వేషన్లు ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికల్లో గాని అన్నింటిలో బీసీల జనాభాని ప్రతిపాదికనే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ కులాలు ఎన్నో రకాలుగా సేవలందించాయని వారిలో ఎంతోమంది అట్టడుగున ఉండిపోయారని వారందరికీ ఈ రిజర్వేషన్ తోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్నో ఎన్నో ఉద్యమాలలో బీసీల పాత్ర ముందున్నదని కొనియాడారు. ఇప్పుడున్న ప్రభుత్వాలైన వెంటనే బీసీ కులాల జన గణన చేసి రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రతిభా రెడ్డి మాట్లాడుతూ ఉద్యమస్ఫూర్తిని తీసుకొని బీసీలు మా ఇంటి దగ్గర ప్రారంభించి దీక్ష చేసి ఉద్యమాలు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. బీసీలు చేపట్టినటువంటి ఈ రిలే నిరాహార దీక్షకి రావి నారాయణరెడ్డి కుటుంబం నుండి పూర్తిస్థాయిగా మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. అనంతరం దీక్ష చేపట్టినటువంటి పంజాల జైహింద్ గౌడ్, పరిటాల రవికుమార్ గౌడ్ లకి నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వైస్ చైర్మన్ మంచాల వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు తీగల రామన్న గౌడ్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొమ్మలకు సురేష్, పంజల రాజ్ కుమార్, గ్రామంలో వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# భరత్ ప్రసాద్ ను గెలిపించుకుందాం

**- వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ బచ్చు రాము**



పెబ్బేరు, మార్చి 09(తీన్మార్ న్యూస్): రెండవ కాశీగా పిలువబడే కందూరు రామలింగేశ్వర స్వామి దగ్గర మహాశివరాత్రి సందర్భంగా దర్శనానికి వెళ్లి అక్కడ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా భరత్ ప్రసాద్ గెలవాలని వనపర్తి బిజెపి టౌన్ ప్రెసిడెంట్ బచ్చు రాము స్వామివారిని మొక్కుకొని అర్చన చేయించారు. ఈ సందర్భంగా భారతదేశంలో పార్లమెంటు అభ్యర్థులు ప్రకటించిన 185 సీట్లు లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి చిన్న వయసులోనే ఎంపీగా గర్వకారణంగా ఉన్నదని మరి అదే విధంగా పిలిస్తే పలికే నాయకుడు భరత్ ప్రసాద్ పేరులోనే భరత్ ఉంది కాబట్టి ఖచ్చితంగా 400 ఎంపీ సీట్లు గెలుపులలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి గెలుస్తుందని దాదాపు రెండు లక్షల మెజార్టీతో వస్తుందని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలకు మంచి శుభవార్త భారత ప్రధాన నరేంద్ర మోడీ ఉజ్వల సిలిండర్ వందరూపాయలు కి తగ్గింపు చేయడంలో తెలంగాణ రాష్ట్ర తరపున ప్రధాన నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వనపర్తి కేంద్రంలో ఐదు కిలోమీటర్ల దూరం సమాపంలో తిరుమలనాథ స్వామి తిరుమలయ్య గుట్ట పైన వెలసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామిని పర్యటక కేంద్రంగా ప్రకటించాలని విన్నవించారు. కందూరు రామలింగేశ్వర స్వామిని వేడుకోవడం తెలిపారు.

# అంగ రంగ వైభవంగా జరిగిన మహా శివరాత్రి వేడుకలు



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం, ఉట్కూర్ మండలం, మండలంలోని నిడుగుర్తి గుట్టపై వెలసిన పరమేశ్వరుని దివ్యమైన గౌరీ శంకర లింగేశ్వర స్వామి శుక్రవారం ప్రారంభం అయ్యాయి. కార్య క్రమంలో భాగంగా ఈ రోజు సాయంత్రం జరిగిన వేడుకలకు అనేక గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జి. బాల్ రెడ్డి, మరియు శివ స్వాములు, యువకులు ఘనంగా ఈ వేడుకలను నిర్వహించారు.

# పెద్దమందడి బీజేపీ అధ్యక్షునిగా తిరుపతయ్య ఎన్నిక



వనపర్తి నియోజకవర్గం, మార్చి 09(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల బీజేపీ పార్టీ నూతన అధ్యక్షుడు గా తిరుపతయ్య ను ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నారాయణ, నూతన పెద్దమందడి మండల బీజేపీ అధ్యక్షుడి ని, జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నారాయణ, వట్టి తిరుపతయ్య ను సన్మానించారు. పార్టీకి అన్ని విధాలుగా విధేయుడుగా పని చేయాలని కోరారు. అదేవిధంగా కొత్త అధ్యక్షుడి గా ఎన్నికైన, వనపర్తి బీజేపీ పార్టీ అధ్యక్షుడు నారాయణ వట్టి తిరుపతయ్య ను సన్మానిచారు. తిరుపతయ్య పార్టీకి అన్ని విధాలుగా విధేయుడుగా పని చేయాలని కోరారు. పార్టీలో గతంలో కిందిస్థాయి కార్యకర్తగా పనిచేసే యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా మండల ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీకి ఉన్నత స్థాయికి ఎదగడం పార్టీ గుర్తించింది. ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తగా అన్ని విధాలుగా పాటిక సహకరించారు. జిల్లా అధ్యక్షుడి నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివారెడ్డి, ముప్పూరు చెన్నయ్య, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, యాదయ్య, విష్ణువర్ధన్, వెంకటేష్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదినాన వివేకా యూత్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం




నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): S మహా శివరాత్రి పర్వదినాన, నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం, ఊట్కూర్, మండల పరిధిలోని నిడు గుర్తి గ్రామంలో వివేకా యూత్ ఆధ్వర్యంలో శనివారము నిర్వహించిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి రంజిత్ కుమార్, ప్రారంభించారు. అనంతరం రక్త దాన శిబిరాన్ని ,గ్రామంలోని యువత 38 మంది యువకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రక్త దాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వివేకా యూత్ తరపున ధన్యవాదములు తెలియజేశారు.

# కక్కిరేణీ లో నారి శక్తి ఫిట్నెస్ రన్





రామన్నపేట, మార్చి 09(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ మరియు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కక్కిరేణి గ్రామంలో ఈ రోజు మహిళలను ప్రోత్సహించుటకు అన్ని రంగాల్లో రాణించే విధంగా నారీ శక్తి ఫిట్నెస్ రన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువజన కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా వాలంటర్ కంబాలపల్లి సంపత్ కుమార్ యాదవ్ పాల్గొని వారు మాట్లాడుతూ మహిళలు ఆకాశంలో సగం - అవకాశంలో సగం అంటూ తమ శక్తి సామర్థ్యాలను పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు పోతున్న మహిళలకు ప్రోత్సాహం కల్పించుటకు నారి శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమం నిర్వహించి పరుగు పందెంలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందివ్వడం జరిగిందని వారు తెలిపారు. అలాగే సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ పకృతికి రూపం - సృష్టికి మూలం మహిళలేనని అక్షరం నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో ప్రగతి పదంలో ముందుకు నడుస్తూ సామాజికంగా ఆర్థికంగా , విద్య వైద్య మరియు క్రీడా రంగాలలోతోపాటు వివిధ ఉన్నత స్థాయిలో సంపూర్ణ మహిళా సాధికార దిశగా మహిళలను ప్రోత్సహించుటకు గ్రామాల్లో అనేక బహుమక కార్యక్రమాలు నిర్వహించుటకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బెలీద సంపత్, ఈదులకంటి శివకుమార్, సింగారం శ్రీనివాస్, మహిళలు బుర్ర మంగ, పిట్టల వసంత, కన్నెబోయిన లక్ష్మి, చిల్ల దేవయాని, తిరుగుడు వరమ్మ, మంగమ్మ, సునీత, లక్ష్మీ, ప్రభావతి, అంజమ్మ, పద్మ, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, బలిజపల్లి జంగమయ్యపల్లి లో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జమహిళా అధ్యక్షురాలు గిరిజా దేవి మాట్లాడుతూ,
ఎంత అతి పెద్ద సమస్య అయిన మహిళలు చిరునవ్వుతో పరిష్కరించుకోవచ్చని, మహిళలకు పురుషులతో సమానమైన హక్కులు కల్పించాలని, ఆడది అబల గాదు సబల, మహిళలకు పూర్తి స్వేచ్ఛ కుటుంబ పరంగా భర్త ఇవ్వాలని, బ్రూన హత్యలు నివారించాలని, సమాజంలో ఆడవాళ్లను చిన్నచూపు చూడకూడదని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు గిరిజాదేవి తెలిపారు. తదనంతరం మున్సిపాలిటీ కార్మికులు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమా సుభాష్ గౌడ్, ఐ ఎన్ టి



యు సి జిల్లా అధ్యక్షులు గంగు మాధవ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గిరిజా దేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, సూర్య జానపద అకాడమీ చైర్మన్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సుభాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల భరతనాట్యం

**– అభినందించి నగదు పురస్కారంతో ప్రశంసలు**



రాజాపేట, మార్చి 09(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, కుర్రారం గ్రామంలో నిర్వహించిన భరతనాట్యం గ్రామస్తులలో అలరించడంతో పాటు, నృత్యం చేసిన చిన్నారులను నగదు పురస్కారంతో అభినందించి సత్కరించారు. శనివారం గ్రామస్తులు వివరాలు చెబుతూ మహా శివరాత్రి ఉత్సవాలు సంధర్భంగా కూర్రారం గ్రామం లోని శ్రీ త్రిలింగ బసవేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణం జరిపించారు. శనివారం రోజున భక్తులు, దాతలు, అందించిన విరాళాలతో అన్నవితారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరియు త్రిలింగ బసవేశ్వర ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలు సంధర్భంగా శివాలయం లో భరత నాట్యాం నిర్వహించిన చిన్నారులు



అక్షయ మరియు జోష్న విరి నాట్యంతో వీక్షించిన భక్తులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారుల ప్రదర్శనకు గాను రోండ్ల రాంరెడ్డి చిన్నారులకు ఇరువురికి రూ. 2000/– రూపాయిలు మరియు బూత్కురి నర్సింహారెడ్డి ఇరువురికి రూ. 1000/– రూపాయలు బహుకరించి అభినందించారు. ఇలాంటి నాట్యం కనుమరుగైతున్న రోజుల్లో చిన్నారులకు భరతనాట్యం నేర్పించి వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పలువురు ప్రశంసించారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**– ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపిఎస్**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపిఎస్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి



ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు



చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఇప్పటి వరకు ఫిబ్రవరి నెలలో 5 ఫిర్యాదులు వివరాలను వెల్లడించారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 6303923211 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



# ఘనంగా వేదిరే పాపిరెడ్డి 19 వ వర్ధంతి వేడుకలు



మంచాల, మార్చి 09(తీన్మార్ న్యూస్): మంచాల మండలం, ఆరుట్ల లో శనివారం రోజు స్వర్గీయ వేదిరే పాపిరెడ్డి 19 వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి రావుల బాషయ్య, దాసరమోని రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ వేదిరే పాపిరెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా వారికి ఘననివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పాపిరెడ్డి సార్ మరణించడం పార్టీకి తీరని లోటు, పాపిరెడ్డి సార్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశారు. వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తదనంతరం మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సుంకరి పాండు, ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్, మంచాల పిఎసిఎస్ డైరెక్టర్లు వేదిరే హన్మంత్ రెడ్డి, జెనిగే వెంకటేష్, మంచాల ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావాలి బుగ్గరాములు ముదిరాజ్, ఎస్ సి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కంబాలపల్లి బుగ్గరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ బుట్టి కృష్ణ, సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, నుకం సుధాకర్, పంబల బుగ్గరాములు, గుడ్డిమల్లి చంద్రయ్య, మోహన్ నాయక్, మాదగోని జంగయ్య గౌడ్, అంతటి రాజు, సాతిరి ఎల్లేష్, వేదిరే వెంకటరమణ రెడ్డి, మార లక్ష్మణ్, మార సురేష్, ఎన్నుదుల సురేష్, వేదిరే రమణ రెడ్డి, అనిల్ రాజు, బుట్టి జంగయ్య, జంగారెడ్డి, లక్ష్మ నాయక్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, కోరే శ్రీను, నుకం మల్లేష్, మణిపాటి వెంకటేష్, పంబల శివ, కాసుల అంజయ్య, షేష్పల్, లక్ష్మా రెడ్డి, కట్ట నర్సింహా, ఆర్ల మల్లేష్, రఫిక్, మంచాల మండల ఎమ్ ఆర్ ఆర్ యువసేన అధ్యక్షులు రాఘవ కురుమ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేదిరే సికిందర్ రెడ్డి, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ముదిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బుడిగల పరమేష్, కార్యదర్శి, పంబల శ్రవణ్, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు ఆర్ల శ్రీకాంత్, అమంచా మధు,అమంచ జగన్, జోగు జగన్,మంకు ప్రవీణ్, చీమర్ల గణేష్, నరేందర్ రెడ్డి, చిందం శ్రీకాంత్, బుస్సు వంశీ, దండ వెంకన్న, దన్నే మహేష్, గోరిగే శ్రీకాంత్, కిషోర్, చీరాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండాలి

**– సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): వేసవి కాలంలో ప్రజలు, ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన "మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ" కార్యక్రమం ను ఆయన ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు,





ప్రయాణికులు వేసవికాలం లో ఆరోగ్యాన్ని హాని కలిగించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీం లాంటి వాటి జోలికి వెళ్లకుండా, మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది వెంకటేష్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి ఫిట్నెస్ రన్ ప్రారంభం





ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు మరియు అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి కమరతపు భానుచందర్ సూచనల మేరకు ప్రజ్వల యువజన సంఘం వారు శనివారం ముదిగొండ మండలం, కేజీబీవీ లక్ష్మీపురం లో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న నారి శక్తి ఫిట్నెస్ రన్ ను కళాశాల ఎస్ ఓ ఇందిరా మరియు ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య ప్రారంభించారు. అధ్యాపకులు ఈ నారీ శక్తి ఫిట్నెస్ రన్ లో లక్ష్మీపురం గ్రామస్తులు విద్యార్థుల తల్లులు తో పాటు పోటీలో అధ్యాపకులు కూడా పాల్గొని నారీ శక్తి ఫిట్నెస్ రాన్ ను విజయవంతంగా నిర్వహించారు. గెలుపొందినటువంటి మహిళలకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామస్తులు కేజీబీవీ అధ్యాపకులు విద్యార్థుల తల్లులు కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఉమెన్ ఫిట్ ఇండియా హిట్ అనే నినాదంతో చేశారు.

# రోడ్డు పోశారు మ్యాన్ హోల్ ని మరిచారూ

**– వామ్మో మ్యాన్ హోల్ అంటున్న కాలనీవాసులు**
**– నాశిరకం పనులతో సిరిసిల్లా మున్సిపాలిటీ కాంట్రాక్టర్లు**
**– మ్యాన్ హోల్ ని మరమ్మత్తు చెయ్యాలి.**



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, మార్చి 09తీన్మార్ న్యూస్): కొత్తబస్టాండ్ ప్రాంతంలో ఉన్న మజీద్ ముందు సిరిసిల్లా మున్సిపల్ సంస్థ నిర్మించిన సి.సి రోడ్ల పై అదమరచి ఎవరైనా ప్రయాణించారేహోఅంతే సంగతులు. రోడ్డు మధ్యలో మ్యాన్ హోల్ ఎర్పడింది.దానిపైన ఎలాంటి కప్పు లేకుండా వదిలేశారు అ మార్గం దగ్గరగా వార్డ్ కౌన్సిలర్ ఇళ్ళు,పైగా అ వార్డ్ లో కౌన్సిలర్ గా పోటి చేస్తామనే ఆశావహుల ఇళ్ళు కూడ ఉన్నాయి. ఈ సమస్యని ప్రజల చేత ఏన్నుకోబడిన కౌన్సిలర్ పట్టించుకొవడం లేదు, ప్రజలకు సేవ చేస్తామని ముందుకొస్తున్న వారు పట్టించుకోవడం లేదు.పైగాహో సిరిసిల్లా అభివృద్ధి, పట్టణీకరణ విభాగంలో జాతీయ స్థాయిలో అవార్డ్ లు పొందుతున్న సంస్థ మున్సిపల్ చైర్ పర్సన్ కూడహో సమస్యలను గుర్తించకపోవడం విచారకరం. ప్రజలకు సమస్యలు ఉన్నాయని ప్రజలే రోడ్డెక్కెంత వరకు సమస్యలను పరిష్కరించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి పరిష్కారం చూపాల్సిన సిరిసిల్లా మున్సిపల్ పాలకవర్గం ప్రస్తుతం నిద్రవ్యవస్థలో ఉన్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వచ్చేది రంజాన్ మాసం, ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ప్రార్ధనలకు వచ్చే సమయం, మున్సిపల్ చైర్ పర్సన్ ఎం చేస్తున్నారు అని ప్రజలు ఘాటుగా స్పందించారు. ఇక నైనా స్పందించి మ్యాన్ హోల్ ని మరమ్మత్తులు చేస్తారో లేదో వేచి చూడాలి.

# విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వీడ్కోలు సమావేశం

భువనగిరి టౌన్, మార్చి 09(తీన్మార్ న్యూస్): పట్టణంలో సోమరాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర్ హాజరై మాట్లాడుతూ మనుషులు పుస్తకాలతో పాటు సమాజాన్ని చదువాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కావున సమాజంలో చాలా రకాలైన మనుషులు ఉంటారు. అంతే కాకుండా మార్చ్ 18వ తారీకు 10వ తరగతి పరీక్షలు ఉన్నాయి. కాబట్టి కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త సంగరాజు శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఈ పరీక్ష సమయంలో దాదాపు 7 గంటలు నిద్ర, 14 గంటలు చదవడానికి సమయాన్ని కేటాయించాలని విద్యార్థులకు తెలిపారు. సెల్ఫోన్ ను తక్కువ ఉపయోగించి తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, దేశం పట్ల గౌరవం ఉండాలని అలా ఉన్నప్పుడు మనం ఎదైన సాధిస్తాం అని తెలిపారు. అనంతరం విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదని అలాంటి దానిలో ఈ మధ్యలో కొంత మంది స్ట్రెస్ కు గురి అవుతున్నారు. కాబట్టి ఎలాంటి సమస్యలైన కొద్దిగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే సక్సెస్ అనేది ఉంటుందని తెలిపారు. కాబట్టి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి కానీ ఆత్మహత్యల వైపు వెళ్ళవద్దని తెలిపారు. ఈ సందర్భంగా ఐరో కిడ్స్ ప్లే స్కూల్ పాంప్లేట్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేంధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అపర్ణ, స్వాతి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు వారి






తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పరసించిపోయారు.

# ఆల్ ఇండియా చెస్ రేటింగ్ లో కొత్తకోట గురుకుల విద్యార్థిని

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, కొత్తకోట మండలం, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జె.లక్ష్మి చెస్ క్రీడలో తన ప్రతిభను ఇంకొకసారి చాటుకుంది.
ఈ మధ్య కాలంలో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ప్రకటించిన ఇంటర్ నేషనల్ చెస్ రేటింగ్ లో 1472 రేటింగ్ సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాలతి అభినందనలు తెలియజేశారు. ముందు భవిష్యత్తులో మరెన్నో పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.



# మహేష్ కుటుంబానికి అండగా లారీ డ్రైవర్ అసోసియేషన్



రామన్నపేట, మార్చి 09(తీన్మార్ న్యూస్): ఇటీవల మృతి చెందిన గొరిగే మహేష్ కుటుంబానికి లారీ డ్రైవర్ అసోసియేషన్ రామన్నపేట తరుపున మరియు అతని స్నేహితులందరు కలిసి అసోసియేషన్ తరపు నుండి రూ.32100/- రూపాయలు మరియు స్నేహితులందరు కలిసి రూ.21200/- రూపాయలు మొత్తం అమౌంట్ ని గొరిగే మహేష్ కుటుంబానికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో మిరియాల మల్లేష్, బండ లింగస్వామి, మల్గా రవి, ఎగ్గె లింగస్వామి, కొండ వెంకటేష్, బెడిద శేఖర్, బడకా లింగస్వామి, మండల లింగస్వామి, గుండెబోయిన ప్రేమ్ కుమార్, మంత్రి సురేష్, కాటం రమేష్, బెల్లంకొండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



కనగల్, మార్చి 09(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ వారి సౌజన్యంతో చైతన్య మహిళా మండలి యడవల్లి ఆధ్వర్యంలో మహిళలకు పరుగు పందెం పోటీలు నిర్వహించి, అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మహిళా మండలి కమిటీ సభ్యురాలు అనూష మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడి, విజయాలకు చేరుకోవడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు రాధిక, పద్మ, పుష్పలత, పల్లవి, మరియు గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ టికెట్ సురేష్ షెట్కార్ రావడంతో హర్షం

**- టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్**



టేక్మాల్, మార్చి 09(తీన్మార్ న్యూస్): జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కార్ పేరును తోలి జాబితాలోనే ప్రకటించడంతో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచే స్థానాలలో జహీరాబాద్ మొదటిదని షెట్కార్ కు భారీ మెజార్టీ రావడం ఖాయమన్నారు.

# గంగా భవాని గుడి నిర్మాణానికి 100 బ్యాగుల సిమెంట్ దాత



**- కల్లూరి సైదమ్మ నగేష్**

రామన్నపేట, మార్చి 09(తీన్మార్ న్యూస్): మండలంలోని పల్లివాడ గ్రామంలో నిర్మించ తలపెట్టిన గంగా భవాని ఆలయ నిర్మాణానికి పల్లివాడ వాస్తవ్యులు సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ తన వంతు సహాయంగా 100 సిమెంట్ బస్తాలను సహకారం అందించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల సైదులు, పెద్ద గొల్ల దండిగ పరమేశ, మేకల బిక్షమయ్య, దండిగ నరసింహ, దండిగ నాగరాజు, కంబాలపల్లి మధు, పావిరాల లివేందర్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, పలువురు కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పేరెంట్ టీచర్ సమావేశం

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ఐ వెంకట్ నారాయణ**

**- అతిథులుగా పాల్గొన్న డాక్టర్ శ్రీమతి కే యశోద, హెల్త్ సూపర్వైజర్ కే విజయ**



యాచారం, మార్చి 09(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శంషాబాద్ నందు శనివారం రోజు పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటనారాయణ, అతిథులుగా యాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రముఖ డాక్టర్ శ్రీమతి కే యశోద, హెల్త్ సూపర్వైజర్ కే విజయ హాజరై విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మట్లాడారు. ఎస్ ఐ వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అపజయాలతో కృంగిపోరాదని, వెనుకడుగు వేయక ముందుకు సాగి విజయాన్ని అందుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి హాజరైన డాక్టర్ కె యశోద మాట్లాడుతూ సరైన నిద్రతో



ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఎటువంటి మానసిక ఒత్తిడులకు గురికాకుండా పరీక్షలను సమర్ధవంతంగా రాయాలని సూచించారు. కళాశాల హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ ఇంచార్జి ఎం రాజారావు సంస్థ తరుపున ప్రవేశ పెడుతున్న వివిధ రకాల కోర్సుల గురించి,విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి సవివరంగా తెలియజేశారు. ఈ సమావేశంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ, తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకై నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, తల్లిదండ్రులు దీన్ని సద్వినియోగ పరుచుకుని అర్హత గల పిల్లలచే అప్లై చేయించాలని తెలియజేశారు. అదేవిధంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు కూడా నోటిఫికేషన్ విడుదల అయిందని ఆయన సూచించారు. వీటికి దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించవలసి ఉంటుందని, వీటి విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే దగ్గరలోని గురుకుల పాఠశాలను సందర్శించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

# చల్లా వంశీ చందర్ రెడ్డి గెలిపించుకుందాం



ఆత్మకూర్, మార్చి 09(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున, రాహుల్ గాంధీ సోనియా గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ చల్లా వంశీ చందర్ రెడ్డి పేరు ప్రకటించడం వల్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కట్టుబడి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రాజు, శ్యామ్, శేఖర్, చిన్న, చిరంజీవి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**- మహిళలను సన్మానిస్తున్న గాదె శోభారాణి**

రామన్నపేట, మార్చి 09(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపంపుల గ్రామంలో మండల మహిళా అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్ శక్తి సూపర్ షి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గాదె శోభారాణి అద్వర్యంలో గ్రామంలోని మాతృమూర్తులను మరియు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తోన్న సోదరీమణులను సన్మానించారు. అనంతరం గాదె శోభారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని, రాజకీయంగా ఏదగలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుమాతుల దాత అయ్యడపు కవిత, మహిళా గ్రామ శాఖ అద్యక్షురాలు సద్దల మంగమ్మ, మహిళా మాజి సర్పంచ్లు దేవీరెడ్డి సవిత్రమ్మ, దోగిపర్తి పద్మ, కునురు రాములమ్మ మహిళా మాజి వర్డ్ మెంబర్స్ తొలుపునూరి అపర్ణ, జంపాల అండాలు, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, గ్రామ పారిశుద్ధ కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్ వేదికగా టీఎమ్ఎస్ఆర్యూ రాష్ట్ర మహాసభ

**- నేటి నుంచి పద్మశాలీ భవన్‌లో ప్రతినిధుల సభ**

**- వైద్యరంగంపై జీఎస్టీ ఎత్తేయాలనే ప్రధాన డిమాండ్‌పై చర్చ : టీఎమ్ఎస్ఆర్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.రాజుభట్**




కరీంనగర్: తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటీవ్స్ యూనియన్ రాష్ట్ర ఐదో మహాసభ కరీంనగర్ జిల్లా కేంద్రం వేదికగా శనివారం నుంచి రెండ్రోజులపాటు జరగనుంది. పద్మశాలీ భవన్‌లో ఉదయం యూనియన్ జెండా ఆవిష్కరణతో మొదలై రెండ్రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆ యూనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.రాజుభట్ శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ మహాసభ ఆహ్వానసంఘం అధ్యక్షులుగా డాక్టర్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా ఆల్ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఈఏ) పూర్వ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎమ్ఆర్ఏఐ) అధ్యక్షులు రమేష్ సుందర్ సహా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొనన్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 15శాఖల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరువుతున్నట్టు చెప్పారు. శనివారం ఉదయం 10గంటలకు యూనియన్ జెండా ఆవిష్కరణతో మొదలై ప్రతినిధుల సభ, అనంతరం సాయంత్రం జిల్లా కేంద్రంలోని డాక్టర్ స్ట్రీట్ గుండా భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈనెల 10న రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహిస్తామని, ఇందులో 9మంది ఆఫీసు బేరర్లు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నికవుతారని చెప్పారు. ఈ మహాసభలో ప్రధానంగా వైద్యరంగంపై 18శాతం జీఎస్టీతో ప్రజలపై పడుతున్న భారంపై చర్చిస్తామని, ఈ రంగంపై జీఎస్టీని ఎత్తివేయాలనే డిమాండ్‌ను తీర్మానించనున్నామని వివరించారు. మరోవైపు లేబర్ చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా తీసుకొచ్చిన కేంద్రం తమ రంగంలోని సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ని ఎత్తేసిందని, దీంతో ఫార్మా కంపెనీలు తమ హక్కులను కాలరాశాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొట్లాడి సాధించుకున్న తమ హక్కు సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 పరిరక్షణ, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్‌కి చట్టబద్ధ మైన పనివిధానాలు రూపొందించాలనే అంశాలపై చర్చిస్తామని తెలిపారు.

# మేఘన్న భరోసా ఆర్థిక సహాయం




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 09(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, మణిగిల్ల గ్రామానికి చెందిన గొల్ల పాలెం సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకులు మేగారెడ్డి తిరుపతి రెడ్డి ద్వార తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి తక్షణమే స్పందించి 5 వేలు రూపాయలు గ్రామ నాయకుల ద్వారా సాయమ్మ కూతురు అయిన గొల్ల పద్మమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీ.ఎం.అర్ యువసేన నాయకులు ఎస్.వెంకటయ్య, మండ్ల రాములు, వడ్డే వెంకటేష్, బోడి కృష్ణ, ఉప్పరి రాఘవేందర్, బీసన్న, ఎస్ తిరుపతయ్య, బోడి బాలకృష్ణ, కె.రాజు, బోడి సురేష్, గొల్ల బాలస్వామి, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

ఆత్మకూర్, మార్చి 09(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, మోట్లంపల్లి గ్రామానికి చెందిన శాంతప్ప అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆసుపత్రికి వెల్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# చెట్టు పైనుండి జారిపడి హమాలీ కార్మికుని మృతి



రాజాపేట, మార్చి 09(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, పారుపల్లి గ్రామానికి చెందిన కడారు పర్వతాలు (45) శనివారం ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి జారిపడగా వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. పోస్ట్ మార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య కమలమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు.

# యువతి అదృశ్యం....పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



జవహర్ నగర్, మార్చి 09(తీన్మార్ న్యూస్): ఇంటి నుంచి బయటకు వెళ్ళిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ కథనం ప్రకారం జవహర్ నగర్ కార్పొరేషన్లోని అరుంధతినగర్ సీఆర్పీఎఫ్ క్వార్టర్స్ గీతా పరిచా కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటుంది. ఉద్యోగరీత్యా భర్త పూర్ణచంద్ర పరిచా జారా?ండ్లోని రాంచిలో విధులు నిర్వహిస్తున్నాడు. భర్త ఆరోగ్యం బాగాలేదని తెలియడంతో గీతా పరిచా జనవరి 18న జారా?ండ్కు బయలుదేరింది. ఈ క్రమంలో ఆమె చిన్నకూతురు స్వప్న పరిచా(26) ఒడిశాలోని ఓ వ్యక్తితో ప్రేమలో ఉన్నానని చెప్పి వెళ్ళిపోయింది. కొన్ని రోజుల వరకు కుటుంబసభ్యులతో ఫోన్లో సంభషించింది. కానీ గత కొంత కాలంగా ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. స్వప్న పరిచయ ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో ఎర్ర కల్లోలం..

## హౌతీలపై అమెరికా, బ్రిటన్ ప్రతీకార దాడులతో 3 శాతం పెరిగిన ధరలు

న్యూఢిల్లీ : ఎర్ర సముద్రంలో నెలకొన్న పరిస్థితులు.. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో కల్లోలం రేపుతున్నాయి. యెమన్‌లో హౌతీ తిరుగుబాటుదారులకు చెందిన డజనుకుపైగా స్థావరాలపై అమెరికా, బ్రిటన్ సైన్యం ప్రతీకార దాడులకు దిగింది. అటు ఆకాశం నుంచి, ఇటు సముద్ర జలాలపై నుంచి అగ్రరాజ్యాల దాడులు జరుగుతున్నాయి. దీనికి మరికొన్ని దేశాల మద్దతు కూడా ఉన్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే చమురు ధరలు 3 శాతం మేర పెరిగాయి. గాజా విషయంలో ఇజ్రాయెల్ తీరును నిరసిస్తూ ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై హౌతీ రెబల్స్ దాదాపు రెండు నెలలుగా దాడులకు తెగబడుతున్న విషయం తెలిసిందే. ఇది ఇజ్రాయెల్‌తోపాటు ఆసియా, ఐరోపా వర్తక, వాణిజ్యాన్నే దెబ్బతీస్తున్నది. ముఖ్యంగా ఆ దారి గుండా జరుగుతున్న చమురు రవాణాపై ప్రభావం పడుతున్నది. ఇప్పటికే ట్యాంకర్లు ఆ మార్గాన్ని కాదని దూరం ఎక్కువైనా వేరే మార్గాన్ని ఎంచుకున్నారు. తాజాగా అమెరికా, బ్రిటన్ల జోక్యంతో ఈ వ్యవహారం మరింత ముదిరింది. దీంతో ఎర్ర సముద్రం మీదుగా అరకొరగా నడిచే నౌకలు కూడా ఆగిపోవాల్సి వస్తున్నది. ఫలితంగా రవాణా, ఇతరత్రా ఖర్చులు పెరిగిపోగా, సహజంగానే అది చమురు ధరల్ని ఎగదోస్తున్నది. అందులో భాగంగానే బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 2.21 డాలర్లు లేదా 2.9 శాతం పెరిగి 79.62 డాలర్లకు చేరింది. అమెరికా, వెస్ట్ టెక్సాస్ అంతర్జాతీయ క్రూడ్ ఫ్యూచర్స్‌లో సైతం 2.13 డాలర్లు లేదా 3 శాతం ఎగిసి 74.15 డాలర్లు పలికింది. తాజా పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నామని సౌదీ అరేబియా అన్నది. చమురు ఎగుమతిదారుల్లో సౌదీ టాప్ అన్న సంగతి విదితమే. భారత్‌కూ పెద్ద ఎత్తున ఇది క్రూడ్‌ను ఎగుమతి చేస్తున్నది. పరిస్థితులు ఎలా ఉన్నా.. ఇప్పటిదాకా సౌదీ ధరల్ని పెంచలేదు. అందుకే భారత్‌కూ పెద్దగా ఇబ్బంది రాలేదు. అయితే గ్లోబల్ మార్కెట్‌లో పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా పెంచాలన్న ఒత్తిడి ఒపెక్ దేశాల నుంచి సౌదీపై వస్తే.. ఆ ప్రభావం భారతీయ మార్కెట్‌పై తప్పక ఉంటుందన్న అభిప్రాయాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. అగ్ర రాజ్యాల జోక్యం ఈ వ్యవహారాన్ని ప్రపంచవ్యాప్తం చేసిందన్న వాదనలూ వ్యక్తమవుతున్నాయి. రెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చన్న అంచనాలున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈసారి 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి. అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనుకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటికే భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఇక గత నెల ప్రథమార్ధంతో పోల్చితే ఇప్పుడు ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తుచేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ తిరుగుబాటుదారులు విరుచుకుపడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతున్నది. ఆసియా, ఐరోపా దేశాల మధ్య వర్తక, వాణిజ్యానికి వీలుగా హిందూ మహాసముద్రం, మెడిటరేనియన్ సముద్రం నడుమ ఉండే దారే ఈ ఎర్ర



సముద్రం. దీనికి ఒక చివరన సూయెజ్ జలసంధి ఉంటే.. మరో చివరన బాబ్ ఎల్-మండేబ్ జలసంధి. 30 కిలోమీటర్ల వెడల్పుండే ఈ బాబ్ ఎల్-మండేబ్ జలసంధిలోనే నిరుడు నవంబర్‌లో కనీవినీ ఎరుగని రీతిలో హెలీక్యాప్టర్ నుంచి ఓ నౌకను హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా మార్స్, హపాగ్-లాయిడ్ వంటి అగ్రశ్రేణి షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేశాయి. మరికొన్ని సంస్థలు తమ కంటైనర్ల ధరల్ని బాగా పెంచి నడిపించే ధైర్యం చేస్తున్నాయి. ఈ పరిణామం యావత్తు ఆసియా-ఐరోపా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తున్నదిప్పుడు. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్గం గుండా జరిగే ఎగుమతి-దిగుమతుల వాటా 12 శాతంగా ఉన్నది. నిజానికి మొదట్లో ఇజ్రాయెల్ నౌకలనే హౌతీ రెబల్స్ లక్ష్యంగా చేసుకున్నారు. కానీ ఆ తర్వాత అన్ని నౌకలపైనా క్షిపణులతో దాడులకు తెగబడుతున్నారు.

# చైనాలో పెట్టుబడులు తిరోగమనం

చైనాలో కరోనా వ్యాప్తి కారణంగా పలు విదేశీ కంపెనీ లు ఇతర దేశాలకు తరలిపోయాయి. ఇప్పుడు ద్రవ్యోల్బ ణం కారణంగా ప్రతిష్టాత్మకమైన కంపెనీలు బిచాణా సర్దేసుకుంటున్నాయి. అంతేకాక, చైనాలో విదేశీ పెట్టు బడిదారులకు వడ్డీ రేట్లు బాగా తక్కువగా ఉండటం ప్రధాన కారణం. వడ్డీ రేట్లు మాత్రమే కాకుండా, అమెరి కా, చైనాల మధ్య సంబంధాల్లో అనిశ్చిత స్థితి మరో కారణం. చైనా సెంట్రల్ బ్యాంకు తమ దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు వడ్డీరేట్లను తగ్గించవచ్చని హ్యాంగ్‌సంగ్ బ్యాంకుకి చెందిన ప్రధాన ఆర్థిక వేత్త డాన్ వాంగ్ తెలిపా రు. ఫలితంగా చైనా కరెన్సీ యువాన్‌పై మరింత ఒత్తిడి పెరగవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్థిక రంగం లో సెంటిమెంట్లు బలపడితే పరిస్థితి మెరుగు పడవచ్చ నీ, లేని పక్షంలో సెంట్రల్ బ్యాంకు కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని డాన్‌వాంగ్ అన్నారు. చైనా నుంచి విదేశీ కంపెనీలు తరలి వెళ్ళిపోవడానికి మరో కారణం కూడా ఉంది. చైనా కంపెనీలకు హాంకాంగ్‌లోని సంస్థల తో వాణిజ్య సంబంధాలు ఎక్కువ. హాంకాంగ్‌తో చైనా ప్రభుత్వం సంబంధాలు మెరుగుగా లేకపోవడంవల్ల చైనాలోని విదేశీ కంపెనీలు ఇబ్బందులకు గురి అవుతు న్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరగనున్న చర్చలు ఒకవైపు ఆశలను చిగురింపజేస్తున్నా, మరో వైపు ఆ చర్చలపై ఎక్కువ ఆశలు పెట్టుకోనవసరం లేదని నిపుణు లు స్పష్టం చేస్తున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబం అదే ప్రధాన కారణం కాదని నిపుణులు పేర్కొంటున్నారు. తమ పెట్టుబడులకు ఆశించిన ప్రతిఫలం దక్కడంతో కొన్ని కంపెనీలు వెనక్కి వెళ్ళిపోతున్నాయని వారు అన్నారు. అయితే, ఉక్రెయిన్ యుద్ధంలో చైనా రష్యాకు ప్రభావంవల్ల చాలా కంపెనీలు స్వదేశా లకు వెళ్ళిపోవాలన్న ఆలోచనలో పడ్డాయని చెబుతు న్నారు. కెనడాకి చెందిన ఫిరాన్ టెక్నాలజీస్ గ్రూపు గడిచిన దశాబ్దంలో 7.2 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది.

## చెరకు రసం నుండి బీ గ్రేడ్ బెల్లం, ఇథనాల్ తయారీపై

# నిషేధం ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం



చెరకు రసం నుండి ఇథనాల్ తయారీపై నిషేధాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇథనాల్ ఉత్పత్తిలో చెరకు రసం, బి-భారీ బెల్లం వాడకాన్ని కొనసాగిస్తామని ఆహార మంత్రిత్వ శాఖ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. దీని కారణంగా 2023-24లో గ్రీన్ ఫ్యూయల్ ఇథనాల్ ఉత్పత్తిలో ఎలాంటి తగ్గుదల ఉండదని స్పష్టం చేసింది. అలాగే సరఫరాకు అంతరాయం ఉండదని కేంద్ర పేర్కొంది. గతంలో ఇథనాల్ ఉత్పత్తిలో చెరుకు రసం వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం,చక్కెర సిరప్ వాడకాన్ని డిసెంబర్ 7 న ప్రభుత్వం నిషేధించింది. దేశీయ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరగడం, నిరంతరాయంగా సరఫరా అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు కూడా ప్రతి డిస్టిలరీకి ఉత్పత్తి లక్ష్యాలను మళ్లీ జారీ చేస్తాయి. దీని తర్వాత, కంపెనీలు తమ నిర్ణయాన్ని ఆహార మంత్రిత్వ శాఖకు కూడా తెలియజేయాలి. అంతేకాకుండా, చక్కెర మిల్లులు, డిస్టిలరీలు కూడా ఉత్పత్తి సమాచారాన్ని అందించాలి. అలాగే, ఆహార మంత్రిత్వ శాఖకొత్త సూచనల ప్రకారం, స్పిరిట్స్, మద్యం తయారీలో చెరుకు రసం, భారీ బెల్లం ఉపయోగించరాదు. అన్ని బెల్లం ఆధారిత డిస్టిలరీలు ఇథనాల్‌ను తయారు చేయడానికి సి-హెవీ బెల్లాన్ని ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జరిగిన మంత్రుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. చెరుకు రసం, బి హెవీ బెల్లం వాడకంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఇథనాల్ వినియోగానికి 17 లక్షల టన్నుల చక్కెరను వినియోగించనున్నారు. నిషేధానికి ముందు, ఇథనాల్ ఉత్పత్తిలో 6 లక్షల టన్నుల చక్కెరను ఉపయోగించారు. దేశంలో చక్కెర ఉత్పత్తి దాదాపు 33 మిలియన్ టన్నులకు తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి 3.73 కోట్ల టన్నులు. చెరకు రసం నుంచి ఇథనాల్ తయారీపై నిషేధం విధించడం వల్ల చక్కెర మిల్లుల సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని చక్కెర కంపెనీల సంస్థ %ఖూహీా% పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల రూ.15,000 కోట్ల పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయి. అలాగే, ఆకస్మిక నిషేధం చెరకు రైతులకు చెల్లింపులలో జాప్యానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, చెరకు రసంతో ఇథనాల్ తయారీపై నిషేధం విధించిన తర్వాత చక్కెర, ఇథనాల్‌కు సంబంధించిన స్టాక్స్‌లో భారీ పతనం కనిపించింది.

# పరిశోధన కేంద్రం ఏర్పాటులో జాప్యం

జగిత్యాల ధరూర్‌క్యాంపు: జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానంలో ఆవాల పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని భారత వ్యవసాయ పరిశోధన మండలి మూడేళ్ల క్రితమే ప్రకటించినా ఇప్పటికీ క్షేత్రస్థాయి చర్యలు కొరవడ్డాయి. జిల్లాలో పలు ప్రైవేటు కంపెనీల బైబ్యాక్ ఒప్పందంతో విత్తనోత్పత్తితో పాటు నూనె, ఔషధపంటగా ఆవపైరు సాగు ఏటికేడు గణనీయంగా పెరుగుతోంది. నిరుడు యాసంగిలో దాదాపుగా 16 వేల ఎకరాల్లో ఆవ పంటను సాగుచేయగా ఈ సారి 18 వేల ఎకరాలకు విస్తరించినట్లు అంచనా వేస్తున్నారు. తక్కువ కాలవ్యవధి పంట కావటం, ఎకరాకు 4-8 క్వింటాళ్ల వరకు ఆవాల దిగుబడివచ్చే ఈ పంటకు తక్కువగా నీటి అవసరం ఉండగా చీడపీడల తీవ్రత తక్కువగా ఉండటం, కనీస దిగుబడులు రావటం, కోతులు తదితర వన్యప్రాణుల బెడద లేకపోవటం తదితరాలతో రైతుల్లో ఈ పంటపట్ల ఆదరణ పెరుగుతోంది. ఆవాల సాగుతో కనీస ఆదాయం వస్తుండటం, ప్రభుత్వ మద్దతు ధర ఆవాలకు క్వింటాలుకు రూ.5,950 వరకుండటంతో ఈ పంట సాగుపట్ల రైతులు సానుకూలంగా ఉన్నారు. జిల్లాలో ఆవాలసాగు పెరుగుతుండటం, ఇక్కడి నేలలు, వాతావరణం అనుకూలంగా ఉండటంతో స్థానిక శాస్త్రవేత్తలు స్వయంగా ఆవపైరును సాగుచేసి వ్యవసాయ వర్సిటీ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం, ఐసీఏఆర్‌కు నివేదించగా కేంద్రం ఆమోదించినా క్షేత్రస్థాయిలో కేంద్రం ఏర్పాటుకు చర్యలను చేపట్టాల్సి ఉంది. స్థానికంగా ఆవాల పరిశోధనకేంద్రం ఏర్పాటు చేయటం ద్వారా పెద్దఎత్తున రైతులు యాసంగిలో ఆవాలపైరుకు మళ్లుతారు. ఆవాలసాగుతో తేనెటీగల



సంఖ్య గణనీయంగా పెరిగి మామిడి తదితర పంటల్లో పరపరాగ సంపర్కానికి దోహపడుతుండటం, అనుబంధంగా తేనెటీగల పెంపకం కూడా రైతులకు కలిసివచ్చే అంశంగా మారనుంది. ఆవాలపై పరిశోధనలకు ప్రత్యేకంగా శాస్త్రవేత్తలను నియమించి నిధులను విడుదల చేస్తారు. నిరంతరం రైతుల క్షేత్రాలకు వెళ్లి శాస్త్రవేత్తలు సూచనలిస్తారు. పరిశోధనల ద్వారా స్థానిక పరిస్థితులకు అనువైన వంగడాలను శాస్త్రవేత్తల రూపొందిస్తారు. ఉత్తర తెలంగాణ జిల్లాలో యాసంగి పంటగా ఆవాల సాగువిస్తీర్ణం పెరిగి రైతాంగానికి ఉపయుక్తంగా మారేలా పొలాసలో వెంటనే ఆవాల పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకు అనువైన నివేదికలను గతంలోనే ఐసీఏఆర్‌కు సమర్పించాము.

# ఉపాధి పనులకు యాసంగి పోటు



సూర్యాపేట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు యాసంగి పోటు తగిలింది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువ ఉండటంతో ఉపాధి పనులకు ఆటంకం ఏర్పడుతోంది. మరోవైపు పనులు చేస్తున్నా కనీసం కూలి గిట్టుబాటు కాకపోవడంతో కూలీలు సైతం వ్యవసాయ పనులకే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఉపాధి పనులు నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటికే వానాకాలం సీజన్ చివరి దశకు చేరుకుంది. ఈలోగా యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. దీంతో మరో మూడు నెలల పాటు ఉపాధి పనులకు గడ్డుకాలమే. కూలీలకు కల్పిస్తున్న పనిదినాలు బోటాబొటిగా పూర్తి కావడం గగనంగా మారుతోంది. మరోవైపు పట్టణ ప్రాంతాలకు సమీపంలోని ప్రజలకు ఉపాధి పనులు కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామాలతో పోల్చుకుంటే వీరంతా వ్యవసాయ పనులకు దూరంగా ఉంటున్నారు. దీంతో వారందరికీ ఈ పనులు కేటాయిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఉపాధి కూలీలకు సగటున రోజుకు మస్టర్ రూ.173 వరకు వస్తోంది. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల్లోని 74 మండలాల పరిధిలోని 1,740 గ్రామాల్లో 18,67,206 మంది కూలీలు న్నారు. వ్యవసాయ, ఇతర పనులకు వెళ్తే రూ.300-500 పైనే ఉంది. దీంతో ఉపాధి కూ లీలు సైతం ఆ పనులకే ఆసక్తి చూపుతున్నారు. చాలీచాలని నగదుతో కుటుంబ పోషణ కష్టంగా ఉంటుందని, అందుకే వ్యవసాయ, ఇతర పనులకు వెళ్తున్నట్లు కూలీలు చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పథకం సిబ్బంది అవగాహన పెంచితే కూలీల సంఖ్య పెరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా యాసంగి సాగు పనులు జరుగుతున్నాయి. దీంతో రైతువారీ పనులకు కూలీలు ఎక్కువగా వెళ్తున్నారు. ఉపాధి పనులు పలుచోట్ల నిలిచాయి. కాలువల్లో పూడిక తీత, హరితహారం పనులకు, నర్సరీల్లో మొక్కలకు నీరు పోసే పనులు మాత్రమే కూలీలు చేస్తున్నారు. అవి మినహా అదనపు పనులు చేసే పరిస్థితి కనిపించడం లేదు. కరోనా సమయంలో నిర్వహించాల్సిన ఆడిట్లు నిలిచాయి.

# నిధులలేమితో కుంటుపడుతున్న అభివృద్ధి




సూర్యాపేట:పంచాయతీల నిర్వహణ నిధుల లేమితో భారంగా మారింది. ప్రతి నెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర నిధులు సరైన క్రమంలో మంజూరు కాకపోవడంతో అప్పులు చేసి మరీ పనులకు కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి నిధులు నాలుగు నెలలుగా విడుదల కాకపోవడంతో సిబ్బందికి వేతనాలు, ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. జనాభా ప్రాతిపదికన స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. వీటిని వేతనాలు, పారిశుద్ధ్య నిర్వహణ, హరితహారంతో పాటు ట్రాక్టర్ల కిస్తీలకు, ఇంధన ఖర్చులకు వినియోగిస్తారు. అంతేకాకుండా మిగులు నిధులు ఉన్నట్లయితే అవసరమైన చోట పంచాయతీల్లో మురుగు కాల్వల నిర్మాణం చేపడతారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు రాకపోవడంతో అత్యవసరమైన పనులు చేపట్టలేని పరిస్థితులు దాపురించాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,740 పంచాయతీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలకు జమ చేస్తుండేది. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఇతర పనులకు మళ్లిస్తుందని ప్రభుత్వ ప్రమేయం లేకుండా పంచాయతీలకు నేరుగా నిధులు జమ చేసేందుకు సున్నా నగదుతో 2022 ఏప్రిల్‌లో ఖాతాలను తెరిపించింది. ఖాతాలు తెరిచిన ఏడు నెలల వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు జమ కాలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ నిధులు సకాలంలో మంజూరు అవుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వ నిధులకు సంబంధించి సెప్టెంబరు నెల నుంచి నిలిచిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మంజూరు కాకపోవడంతో పంచాయతీల్లో ఏ అభివృద్ధి పనులూ చేపట్టలేక పోతున్నారు. ఇప్పటికే విద్యుత్తు బిల్లులు రూ.వేలల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి. ట్రాక్టర్లలో ఇంధనానికి సైతం డబ్బులు లేకపోవడంతో కొన్ని పంచాయతీల్లో ట్రాక్టర్లను పక్కకు పెట్టారు. దీంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రజాప్రతినిధులు అప్పులు చేసి మరీ పాలన సాగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు స్పందించి నిధులు జమ అయ్యేలా చూడాలని కోరుతున్నారు. పాలన సాఫీగా సాగేందుకు 500లకు పైగా జనాభా పైబడిన తండాలు, గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. కానీ ఆయా పంచాయతీల నుంచి ఎలాంటి ఆదాయ మార్గాలు లేకపోవడంతో ఆర్థిక భారంతో కొట్టు మిట్టాడుతున్నాయి. చిన్న పంచాయతీలలో పెనుభారంగా మారింది. మరి కొద్ది నెలలు నిధులు మంజూరులో ఆలస్యమైతే పెద్ద పంచాయతీలు సైతం ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి నెలకొంటుంది.

# నిధులొచ్చేనా... నష్టం పూడేనా?

తిరుపతి: ఒండేళ్ల కిందట నవంబరులో కురిసిన భారీ వర్షానికి జిల్లా పరిధిలోని కల్వర్టులు, రహదారులు పెద్ద ఎత్తున దెబ్బతిన్నా తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టారు. మిగ్‌జాం తుపానుకు జిల్లా వ్యాప్తంగా రహదారులకు రూ.391.77 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. తిరుపతి డివిజన్ పరిధిలో 62, గూడూరు డివిజన్ పరిధిలో 88 రహదారులు, ఆరు కల్వర్టులు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. ఈసారైనా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ప్రయాణ నరకాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోంది. రెండేళ్ల కిందట దెబ్బతిన్న కల్వర్టులు, హైలెవల్ వంతెనలు, రహదారుల నిర్మాణానికి రూ.166.53 కోట్లు



ఖర్చవుతుందని అంచనావేసి ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికీ తాత్కాలిక వంతెనలపైనే వాహనదారులు ప్రయాణించాల్సిన దుస్థితి. ఇవి ప్రమాదకరంగా ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

# శీతల గిడ్డంగి నిర్మాణంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

పలమనేరు:ఈ ప్రభుత్వంలో రైతుల కష్టాలు తీరేలా లేవు. పడమటి మండలాల్లో ఉద్యాన పంటల సాగు ప్రధానమైంది. ముఖ్యంగా ఏటా 20 వేల హెక్టార్లలో సాగయ్యే బంగాళాదుంప చేతికి వచ్చేసరికి ధరలు పడిపోవటం, నిల్వకు ఆస్కారం లేక అందినకాడికి సొమ్ము చేసుకుంటు న్నారు. రైతుల కష్టం తీర్చడానికి శీతల గిడ్డంగులు అవసరమని గత తెదేపా ప్రభుత్వం గుర్తించింది. బంగాళాదుంపలు నిల్వచేసి డిమాండ్ ఉన్న సమయంలో విక్రయించు కొనేలా శీతల గిడ్డంగి పనులు రూ.5 కోట్లతో ప్రారంభించింది. జిల్లాలోని పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల రైతులకు అనువుగా పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వి.కోట మండలం కుంబార్లపల్లెలో 2018లో అప్పటి మంత్రి అమరనాథరెడ్డి శీతల గిడ్డంగి మంజూరు చేయించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. వెంటనే పనులు ప్రారంభించారు. పునాదులు పూర్తయి పిల్లర్ల పనులు మొదలు పెట్టారు. ఈలోగా ప్రభుత్వం మారి వైకాపా అధికారంలోకి రావడంతో ఇక్కడి వైకాపా నాయకులు అడ్డుపడ్డారు. నిధులు అందుబాటులో ఉన్నా.. పనులు నిలిచిపోయాయి. ఐదేళ్లుగా అడుగు ముందుకు పడలేదు. పునాదుల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి. వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి సాక్షిగా శిలాఫలకం వెక్కిరిస్తూ దర్శనమిస్తోంది. ఇక్కడి రైతుల కష్టాన్ని ఇతర రాష్ట్రాల వ్యాపారులు, దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి తమ రాష్ట్రాల్లోని శీతల గిడ్డంగుల్లో భద్రపరచి డిమాండ్ వచ్చినప్పుడు అధిక ధరకు విక్రయిస్తున్నారు. వైకాపా నాయకులు అడ్డుపడ్డారు. నిధులు అందుబాటులో ఉన్నా.. పనులు నిలిచిపోయాయి. ఐదేళ్లుగా అడుగు ముందుకు పడలేదు. పునాదుల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి.

## ఉద్యోగులకు షాకించిన బ్యాంక్.. 20 వేల మంది తొలగింపునకు నిర్ణయం..!

అమెరికాలోని ప్రముఖ బ్యాంక్ ఉద్యోగులకు షాకింగ్ వార్త చెప్పింది. రాబోయే రెండేళ్లలో 20,000 మంది ఉద్యోగులను లేదా దాదాపు 10% మంది ఉద్యోగులను తొలగించాలని సిటీ గ్రూప్ యోచిస్తోంది. కంపెనీ పునర్వవస్థీకరణలో భాగంగా రాబడులను పెంచేందుకు వాల్ స్ట్రీట్ దిగ్గజం సిటీ గ్రూప్ 2024లో ఉద్యోగాలను తగ్గించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. 2023 నాల్గవ త్రైమాసికంలో 1.8 బిలియన్ డాలర్ల నష్టాలను ఆ కంపెనీ శుక్రవారం నివేదించింది. అయితే ఆదాయం గత సంవత్సరంతో పోలిస్తే 3% తగ్గి $17.4 బిలియన్లకు చేరుకుంది. తొలగింపుల వల్ల బ్యాంకుకు 2.5 బిలియన్ల డాలర్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. "ముఖ్యమైన అంశాల ప్రభావం కారణంగా నాల్గవ త్రైమాసికం చాలా నిరాశాజనకంగా ఉన్నప్పటికీ, సిటీని సరళీకృతం చేయడంలో, 2023లో మా వ్యూహాన్ని అమలు చేయడంలో మేము గణనీయమైన పురోగతి సాధించాము" అని సిటీ గ్రూప్ CEO జేన్ ఫ్రేజర్ అన్నారు. సిటీ తొలగింపులు 2026 నాటికి దాని ఉద్యోగుల సంఖ్యను 180,000కి తీసుకువస్తాయని సిటీ గ్రూప్ ప్రతినిధి పేర్కొన్నారు. గత ఏడాది చివర్లో బ్యాంక్‌లో దాదాపు 10% సీనియర్ మేనేజర్ స్థాయి వారిని తొలగించారు. సిటీ గ్రూప్ రాబడిని మెరుగు పర్చడం లక్ష్యంగా 2023 సెప్టెంబర్ లో భారీ మార్పులు




శ్రీకారం చుట్టింది. ఉద్యోగాల తొలగింపుతో బ్యాంక్ దాని లాభాల లక్ష్యాలకు చేరువయ్యే అవకాశం ఉంది. ఆర్థిక సంస్థలు తమ స్టాక్ ధరలలో క్షీణతతో కూడిన గందరగోళ సంవత్సరం నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తున్నందున సిటీ బ్యాంక్ సంస్థాగత సమగ్ర మార్పు వచ్చింది. ఫోర్బ్స్ ప్రకారం యూఎస్ లోని 15 అతిపెద్ద బ్యాంకులు గత ఆగస్టులో ఒక్క రోజులో 46 మిలియన్ డాలర్లకు పైగా విలువను కోల్పోయాయి.

## నాలుగు నెలల గరిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం

రిటైల్ ద్రవ్యోల్బణం, పారిశ్రామికోత్పత్తి గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబర్ 2023లో నాలుగు నెలల గరిష్ట స్థాయి 5.69 శాతానికి చేరుకుంది. నవంబర్ 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.5 శాతంగా ఉంది. పారిశ్రామిక ఉత్పత్తి నవంబర్‌లో వార్షిక ప్రాతిపదికన 2.4 శాతం పెరిగింది. అయితే ఏడాది క్రితం ఇదే నెలలో వృద్ధి రేటు 7.6 శాతంగా ఉంది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ డేటా ప్రకారం.. ఆహార వస్తువుల రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబర్ నెలలో 9.53 శాతానికి పెరిగింది. ఇది అంతకు ముందు నెలలో 8.7 శాతం, ఏడాది క్రితం ఇదే నెలలో 4.9 శాతంగా ఉంది. ద్రవ్య విధాన సమీక్షను పరిగణనలోకి తీసుకునేటప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానంగా రిటైల్ ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. రెండు శాతం వైవిధ్యంతో ద్రవ్యోల్బణాన్ని నాలుగు శాతం వద్ద ఉంచే బాధ్యత రిజర్వ్ బ్యాంక్‌పై ఉంది. వినియోగదారుల ధరల సూచిక ఆధారంగా ద్రవ్యోల్బణం నవంబర్, 2023లో 5.55 శాతం, డిసెంబర్ 2022లో 5.72 శాతంగా ఉంది. ఇదే సమయంలో గతేడాది ఆగస్టులో ద్రవ్యోల్బణం గరిష్ఠ స్థాయి 6.83 శాతానికి చేరుకుంది. నవంబర్ నెలలో తయారీ రంగంలో మందగమనం కారణంగా ఇది 2.4 శాతం చొప్పున వృద్ధి చెందింది. అయితే ఏడాది



క్రితం ఇదే నెలలో ఇది 7.6 శాతం పెరిగింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచిక పరంగా కొలవబడిన ఫ్యాక్టరీ ఉత్పత్తి నవంబర్ 2023లో 2.4 శాతం పెరిగింది. నవంబర్ 2023లో తయారీ రంగం ఉత్పత్తి 1.2 శాతం పెరగగా, మైనింగ్ రంగం ఉత్పత్తి 6.8 శాతం పెరిగింది. ఈ కాలంలో దేశ విద్యుత్ ఉత్పత్తి 5.8 శాతం పెరిగింది. దీనితో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లో (ఏప్రిల్–నవంబర్) దేశ పారిశ్రామిక ఉత్పత్తి 6.4 శాతం చొప్పున పెరిగింది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఇది 5.6 శాతం పెరిగింది.

## తైవాన్‌పై యుద్ధమేఘాలు.. సైనికచర్య తప్ప అన్ని రకాలుగా డ్రాగన్ దాడులు



తైవాన్‌ను తన చెప్పుచేతుల్లోకి తీసుకోవాలని భావిస్తున్న చైనా ఇప్పటికే ఉచ్చు బిగుస్తున్నది. ద్వీపకల్పాన్ని అష్టదిగ్బంధనం చేసిన చైనా ఆ దేశ కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను కూడా తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నట్టు తెలుస్తున్నది. దీంతో తైవాన్‌లోని బ్యాంకులు మూతపడుతున్నాయి. ప్రజలు కోట్ల రూపాయల లావాదేవీలను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నారు. తైవాన్‌లోని ప్రపంచంలోనే అత్యంత అధునాతన సెమికండక్టర్ పరిశ్రమ స్తంభించిపోయింది. చైనా ప్రత్యక్షంగా తన సేనలను పంపడం తప్ప మిగిలిన అన్ని విధాలుగా తైవాన్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నది. చైనా ప్రత్యక్షంగా దాడికి దిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు రూ.828 లక్షల కోట్ల నష్టం జరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. స్వయంప్రతిపత్తి పాలనలో ఉన్న తైవాన్‌ను చైనా తనదిగా భావిస్తున్నది. చైనా తమపై దాడిచేసిన రోజున కేవలం తమ రక్షణ వ్యవస్థకు, భద్రతా దళాలకు మాత్రమే నష్టం జరుగదని, తైవాన్‌ను పూర్తిగా ప్రపంచం నుండి వేరుచేయడానికి ప్రయత్నిస్తుందని ఆ దేశ సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే తైవాన్ కంప్యూటర్ నెట్‌వర్క్‌పై ప్రతిరోజు లక్షల సంఖ్యలో దాడులు జరుగుతున్నాయని తైవాన్ జాతీయ రక్షణ, భద్రత పరిశోధన సంస్థ నిపుణుడు క్రిస్టల్ టు చెప్పారు. ఇప్పటికే కొందరు తమ నెట్‌వర్క్‌ను వారి స్వాధీనంలోకి తీసుకొని 'ఆ రోజు' కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. చైనా ఆక్రమణను ప్రకటించగానే వారు తమ టెలికమ్యూనికేషన్లను, ఇంధనం, ఆర్థిక రంగాలను స్తంభింపచేయగలరని పేర్కొన్నారు. సైబర్ దుండగులు తైవాన్ ప్రభుత్వ, రక్షణ సంస్థలనే కాకుండా అక్కడి సెమికండక్టర్ పరిశ్రమను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు జీవనాడిగా పేర్కొనే చిప్స్ సరఫరాలో తైవాన్ కంపెనీలు కీలకంగా ఉన్న సంగతి తెలిసిందే. సెమికండక్టర్ పరిశ్రమలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను అవసరమైతే ధ్వంసం చేస్తాం తప్ప వాటిని చైనా దళాల చేతిలో పడనివ్వబోమని అమెరికాకు చెందిన ఓ అధికారి గత ఏడాది అన్నారు.

## ప్యాసింజర్ వెహికల్స్ అమ్మకాల్లో సరికొత్త రికార్డులు



దేశవ్యాప్తంగా హోల్‌సేల్‌లో ప్యాసింజర్ వాహన విక్రయాలు 2023లో 40 లక్షల యూనిట్ల మైలురాయిని దాటి సరికొత్త రికార్డు నమోదైంది. తయారీ కంపెనీల నుంచి గతేడాది డీలర్లకు 41,01,600 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు చేరాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) శుక్రవారం తెలిపింది. యుటిలిటీ వెహికిల్స్‌కు పెద్ద ఎత్తున డిమాండ్ ఇందుకు కారణమని వెల్లడించింది. 'హోల్‌సేల్‌లో 2022లో జరిగిన ప్యాసింజర్ వాహన అమ్మకాలతో పోలిస్తే గతేడాది నమోదైన విక్రయాలు 8 శాతం అధికం అయ్యాయి. యుటిలిటీ వాహనాల అమ్మకాలు 22.4 శాతం వృద్ధి చెంది గత ఏడాది 23,53,605 యూనిట్లకు పెరిగాయి. వ్యాన్స్ 1,32,468 నుంచి 1,46,122 యూనిట్లకు ఎగశాయి. ప్యాసింజర్ కార్స్ 8 శాతం క్షీణించి 16,01,873 యూనిట్లకు పడిపోయాయి. అక్టోబర్–డిసెంబర్‌లో డీలర్లకు చేరిన ప్యాసింజర్ వాహనాలు అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 8 శాతం అధికమై 10,12,285 యూనిట్లను తాకాయి' అని సియామ్ వివరించింది. గతేడాది తయారీ కంపెనీల నుంచి డీలర్లకు చేరిన ద్విచక్ర వాహనాల సంఖ్య 9 శాతం పెరిగి 1,70,75,160 యూనిట్లుగా ఉంది. వాణిజ్య వాహనాలు 9.33 లక్షల నుంచి 9.78 లక్షల యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహనాలు 4,18,510 నుంచి 6,80,550 యూనిట్లకు ఎగశాయి. అన్ని విభాగాల్లో కలిపి హోల్‌సేల్‌లో వాహన విక్రయాలు గతేడాది 10 శాతం వృద్ధితో 2,28,36,604 యూనిట్లకు పెరిగాయి. 2022లో ఈ సంఖ్య 2,07,92,824 యూనిట్లుగా ఉంది. ఆటోమొబైల్ రంగానికి 2023 సహేతుకంగా సంతృప్తికరంగా ఉందని సియామ్ ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ తెలిపారు. ప్యాసింజర్, వాణిజ్య, ద్విచక్ర వాహనాలు సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేశాయి. త్రిచక్ర వాహనాలు చాలా మంచి రికవరీని సాధించాయని ఆయన పేర్కొన్నారు. ప్యాసింజర్ వాహన విభాగంలోని మొత్తం అమ్మకాలలో యుటిలిటీ వాహనాల వాటా ఏకంగా 62 శాతానికి చేరిందని వివరించారు. 2024లో సైతం వృద్ధి జోరు కొనసాగుతుందని ఆటో పరిశ్రమ ఆశాజనకంగా ఉందన్నారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ భారత్ మండపంలో ఫిబ్రవరి 1–3 తేదీల్లో భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో జరుగనుంది. రెండేళ్లకోసారి జరిగే ఆటో ఎక్స్‌పో కంటే ఈ ప్రదర్శన విస్తృత స్థాయిలో ఉంటుందని వినోద్ అగర్వాల్ చెప్పారు. ఆటోమొబైల్‌తో ముడిపడి ఉన్న అన్ని విభాగాల కంపెనీల భాగస్వామ్యంతో ఇది మరింత విస్తృత ఈవెంట్‌గా మారనుందని ఆయన అన్నారు. వాహన తయారీ సంస్థలతోపాటు ఈ ప్రదర్శనలో టైర్లు, స్టీల్, బ్యాటరీ, ఇతర విభాగాల కంపెనీలు సైతం పాల్గొంటాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 600 మందికిపైగా ఎగ్జిబిటర్లు పాలుపంచుకుంటారని వివరించారు.

## మాల్దీవులకు తగ్గిన పర్యాటకుల సంఖ్య.. ఇబ్బందుల్లో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ

భారత ప్రధాని నరేంద్ర మోడీపై మాల్దీవుల మంత్రుల అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ కామెంట్స్ పై భారత్ నిరసన వ్యక్తం చేయగా.. ఇతర దేశాలు కూడా భారత్‌కు మద్దతు తెలిపాయి. ఇదిలా ఉంటే, భారత ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు కూడా మాల్దీవులపై తమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాల్దీవులను సందర్శించే బదులు లక్షద్వీప్‌కు వెళ్లాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో పాటు మాల్దీవులను బహిష్కరించడం కూడా ట్రెండింగ్ అవుతుంది. అనేక విదేశీ టూర్ బుకింగ్ ఏజెన్సీలు కూడా మాల్దీవుల ప్యాకేజీలను మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇక, భారత్‌తో వివాదం ముదిరిన తర్వాత మాల్దీవులకు వచ్చే పర్యాటకుల సంఖ్య భారీగా తగ్గింది. భారత్ లోనే వందలాది మంది తమ పర్యటనలను క్యాన్సిల్ చేసుకున్నారు. దీంతో పాటు మేక్ మై ట్రిప్, ఈజ్ మై ట్రిప్ మాల్దీవుల బుకింగ్‌లను రద్దు చేశాయి. అయితే, మాల్దీవులకు భారతదేశం రెండవ అతిపెద్ద పర్యాటక మార్కెట్.. భారతీయ పర్యాటకులు పెద్ద సంఖ్యలో మాల్దీవులను సందర్శిస్తారు. ఇటీవలి కాలంలో మాల్దీవులకు పర్యాటకుల రాకపోకలకు భారతదేశం స్థిరమైన సహకారాన్ని అందిస్తోంది. ఇది అత్యంత ఇష్టమైన హాలిడే గమ్యస్థానాలలో ఒకటిగా నిలిచింది. కానీ, మాల్దీవుల



పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. అధికారిక డేటా ప్రకారం 2023 మొదటి 11 నెలల్లో మాల్దీవులకు వచ్చే పర్యాటకులలో భారతదేశం రెండవ అతిపెద్ద వనరుగా నిలిచింది. ఈ కాలంలో 1, 83,371 మంది పర్యాటకులు మాల్దీవులను సందర్శించారు. భారతదేశం నుంచి పర్యాటకులు మాల్దీవులకు వెళ్లకపోవడం ఆ దేశానికి పెద్ద నష్టం వాటిల్లింది. ఇటీవల, పెద్ద సంఖ్యలో భారతీయులు మాల్దీవులను బహిష్కరించి.. లక్షద్వీప్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు.

## ఫార్మా కంపెనీలపై 'రూల్స్' కత్తి.. భారీగా పెరగనున్న మందుల ధరలు

భారతదేశాన్ని ప్రపంచ ఔషధ కర్మాగారం అంటారు. చౌక ఔషధాలను తయారు చేయడంలో భారతదేశానికి సాటి మరేదేశం లేదు. అయితే రాబోయే రోజుల్లో ఇది మారే అవకాశం కనిపిస్తోంది. దేశంలో ప్రజల చికిత్స ఖర్చు పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే మందుల ధరలు త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉంది. వాస్తవానికి మందుల కొరత కారణంగా కొంతకాలం తర్వాత వాటి ధరలు పెరిగే అవకాశం ఉంది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఫార్మాస్యూటికల్ కంపెనీల కోసం కొన్ని నియమాలను రూపొందించింది. అవి తమ ఫ్యాక్టరీలను నిర్వహించే ప్రామాణిక పద్ధతులకు సంబంధించినవి. ఈ నిబంధనల కారణంగా దేశంలో చౌకగా మందులను తయారు చేస్తున్న అనేక చిన్న కంపెనీలు ఫ్యాక్టరీ మూసివేత ముప్పును ఎదుర్కొంటు ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీల పని విధానాలకు సంబంధించి సవరించిన నిబంధనల 'షెడ్యూల్–ఎం'కి సంబంధించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఫార్మాస్యూటికల్ కంపెనీలకు ఎంత పెద్ద ఆఫీసు ఉండాలి, ఎంత పెద్ద ఫ్యాక్టరీ ఉండాలి, ఏ ప్లాంట్లు, ఏ పరికరాలు వాడాలి అనే విషయాలు ఇందులో ఉన్నాయి. వీటన్నింటికి సంబంధించిన వివరాలను అందించారు. డ్రగ్స్ ఉత్పత్తికి మంచి పద్ధతులు ఏవి అనే సమాచారం కూడా ఇవ్వబడింది. ఇది మాత్రమే కాదు, ఔషధ కంపెనీలు ప్రతి సంవత్సరం నాణ్యత సమీక్ష, నాణ్యత రిస్క్ మేనేజ్‌మెంట్‌ను కూడా సమీక్షించవలసి ఉంటుంది. దీంతో దేశంలోని పలు చిన్న, మధ్య తరహా ఔషధ కంపెనీలు మూతపడే ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఈ నిబంధనలను అనుసరించడానికి ఆ కంపెనీలకు తగినంత వనరులు లేవు.



ఇలాంటి పరిస్థితుల్లో మందుల కొరత తప్పదు. దీంతో మందుల ధరలు పెరగనున్నాయి. మైక్రో, స్మాల్ అండ్ మీడియం (ఎంఎస్ఎంఈ) ఫార్మాస్యూటికల్ కంపెనీలకు 'షెడ్యూల్–ఎం'ని తప్పనిసరి చేస్తామని గతేడాది జూలైలో ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవియా స్పష్టం చేశారు. దశలవారీగా దీన్ని అమలు చేయనున్నారు.

కలిగి ఉన్న కంపెనీలు ఆగస్టు 1, 2023 నాటికి ఈ నిబంధనలను పాటించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ చెబు తోంది. చిన్న కంపెనీలకు ఒక సంవత్సరం సమయం లభిస్తుంది. చిన్న తరహా ఫార్మాస్యూటికల్ కంపెనీలకు 'షెడ్యూల్–ఎం'ని అమలు చేయడం చాలా కష్టమైన పని అని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో అనుబంధంగా ఉన్న 'లఘు ఉద్యోగ్ భారతి' అనే సంస్థ పేర్కొంది. కంపెనీలు నాణ్యతపై నియమాలను అనుసరించవచ్చు, కానీ అప్‌గ్రేడ్ చేయడానికి మూలధనం అవసరం. చాలా కంపెనీలు వ్యాపారాన్ని మూసివేయవలసి ఉంటుంది.

## అమెరికాలో కూలిన ఆర్మీ హెలికాప్టర్



దక్షిణ కాలిఫోర్నియాలో అమెరికా నేవీ హెలికాప్టర్ కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని అమెరికా ఆర్మీ అధికార ప్రతినిధి ధృవీకరించారు. దక్షిణ కాలిఫోర్నియాలో అమెరికా నేవీ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. హెలికాప్టర్‌లో మొత్తం ఆరుగురు ఉన్నారు, వారు ప్రాణాలతో బయటపడ్డారు. దక్షిణ కాలిఫోర్నియాలో సాయంత్రం 6:40 గంటలకు %వీఎ–60=% హెలికాప్టర్ ప్రమాదానికి గురైందని నేవీ కమాండర్ తెలిపారు. హెలికాప్టర్ కింద పడిన సమయంలో అతను సాధారణ శిక్షణలో ఉన్నాడు. అంతకుముందు నవంబర్‌లో కూడా శిక్షణ ప్రాక్టీస్ సమయంలో యుఎస్ ఆర్మీ హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అమెరికా సైనికులు చనిపోయారు. హెలికాప్టర్‌లోని సిబ్బంది గాయపడ్డారని, అయితే ఇప్పుడు వారి పరిస్థితి ఏమిటని సైనిక ప్రతినిధి చెప్పారు. దీనికి సంబంధించి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. సంఘటనా స్థలంలో యుఎస్ కోస్ట్ గార్డ్ సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ప్రమాదంపై దర్యాప్తు చేస్తోంది. హెలికాప్టర్‌లోని వారందరూ సురక్షితంగా బయటపడ్డారని, వారిలో ఎవరూ చనిపోలేదని, హెలికాప్టర్ మారిటైమ్ స్ట్రైక్ స్క్వాడ్రన్ 41కి చెందిన విమానం అని నేవీ తెలిపింది. సెప్టెంబరులో సౌత్ కరోలినాలో కూలిపోయిన స్టెల్త్ ఫైటర్ విమానంతో సహా ఇటీవలి కాలంలో అమెరికా మిలిటరీకి సంబంధించిన చాలా విచారకరమైన వార్తలు ఉన్నాయి.

## ఈ రాష్ట్ర ప్రజలు ఆదాయపు పన్ను అస్సులు చెల్లించరు.. కారణం ఏంటో తెలుసా?




దేశంలో ఆదాయపు పన్నును తగ్గించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. దేశానికి కూడా ట్యాక్స్ రూపంలో ఎంతో ఆదాయం చేకూరుతోంది. కొఓత్త పన్ను విధానంలో పన్ను చెల్లింపుదారులు ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. భారతీయ పౌరుడు స్థిర ఆదాయంపై పన్ను చెల్లిస్తాడు. దేశంలో ఎక్కడ చూసినా ఆదాయపు పన్ను చెల్లించాల్సిందే. అందుకోసం ప్రత్యేక వ్యవస్థ ఉంది. పౌరులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఆదాయపు పన్ను చెల్లించాలి. భారతదేశంలోని ఈ రాష్ట్ర పౌరులలో 95 శాతం మంది తమ కోట్ల ఆదాయంపై ఒక్క పైసా కూడా పన్నుల రూపంలో ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఆ రాష్ట్రం ఏదో తెలుసా? సిక్కిం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇక్కడి స్థానికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది. రాష్ట్ర రాజ్యాంగం ప్రకారం.. తూర్పు రాష్ట్రాలకు ప్రత్యేక హోదా వచ్చింది. ఇండియన్ యూనియన్ లో విలీన సమయంలో ఈ రాష్ట్ర ప్రజలకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చారు. అందుకే ఇక్కడ ఆదాయపు పన్ను రహితమైనవి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371ఎ ప్రకారం ప్రత్యేక రాష్ట్ర హోదా వచ్చింది. ఇతర పౌరులు ఈ రాష్ట్రంలో ఆస్తిని కొనుగో లు చేయలేరు. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 10 పకారం స్థానికులు ఆదాయపు పన్ను మినహాయింపు పొందుతారు.

# అశ్విన్ స్పిన్‌కు ఇంగ్లండ్ దాసోహం..

ధర్మశాల టెస్టులో భారత జట్టు విజయ ఢంకా మోగించింది. నామమాత్రమైన టెస్టులో ఇంగ్లండ్‌ను చావు దెబ్బకొట్టి అద్భుత విజయం సాధించింది.

సీనియర్ స్పిన్నర్ అశ్విన్ 9 వికెట్లు పడగొట్టడడంతో రోహిత్ సేన ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో గెలుపొందింది. అశ్విన్ స్పిన్ ఉచ్చులో ఇంగ్లండ్ ఆటగాళ్లు విలవిలలాడగా.. జో రూట్(84) హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు.

కానీ, మరో ఎండ్‌లో వికెట్లు తీస్తూ పర్యాటక జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. కుల్దీప్ యాదవ్ ఓవర్లో రూట్ భారీ షాట్ ఆడి బౌండరీ వద్ద బుమ్రాకు దొరికాడు. దాంతో, ఇగ్లండ్ 195 పరుగులకు కుప్పకూలింది.

వరుసగా నాలుగో విజయంతో టీమిండియా 4–1తో సిరీస్ కైవసం చేసుకుంది. కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', యశస్వీ జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు అందుకున్నారు.

తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 477 పరుగులకు ఆలౌటయ్యింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ మొదలెట్టిన ఇంగ్లండ్ ఏ దశలోనూ కనీస పోరాటం చేయలేదు. వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ ఓపెనర్లు బెన్ డకెట్(0), జాక్ క్రాలే(2), ఓలీ పోప్(19)లను ఔట్ చేసి స్టోక్స్ సేనను కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాత వచ్చిన బెయిర్‌స్టో(39) హడలెత్తించినా కుల్దీప్ అతడిని ఎల్బీగా వెనక్కి పంపాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా రూట్(84) ఒంటరి పోరాటం చేశాడు. టెయిలెండర్లతో కలిసి జట్టు స్కోర్ 150 దాటించాడు.

టాపార్డర్ హిట్..

ధర్మశాలలో భారత టాపార్డర్ దుమ్మురేపింది. ఏకంగా ఐదుగురికి



ఐదుగురు హాఫ్ సెంచరీపైనే స్కోర్ చేశారు. యశస్వీ జైస్వాల్(57), రోహిత్ శర్మ(103), శుభ్‌మన్ గిల్(110), దేవ్‌దత్ పడిక్కల్(65), సర్ఫరాజ్ ఖాన్(56)లు ఫిఫ్టీలు బాదారు. భారత క్రికెట్ చరిత్రలో టాపార్డర్ ఈ రేంజ్‌లో ఆడడం ఇది నాలుగోసారి.

రోహిత్ శర్మ(103), శుభ్‌మన్ గిల్(110)

ఈ మ్యాచ్‌లో కుల్దీప్‌ను ఔట్ చేసిన జేమ్స్ అండర్సన్ 700 వికెట్ల క్లబ్‌లో చేరాడు. యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నామమాత్రమైన టెస్టులో స్టోక్స్ సేన ఆది నుంచి తడబడింది. తొలి ఇన్నింగ్స్‌లో కుల్దీప్ యాదవ్ విజృంభణతో ఇంగ్లండ్ 218 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ జాక్ క్రాలే 79 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రోహిత్ సేన ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని ఊచకోత కోస్తూ పరుగుల వరద పారించింది.

# ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ నుంచి పీవీ సింధు నిష్క్రమణ



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు 24–22, 17–21, 18–21తో రెండోసీడ్, ఒలింపిక్ చాంపియన్ చెన్ యు ఫీ(చైనా) చేతిలో పోరాడి ఓడింది.

గాయం నుంచి కోలుకుని తిరిగి కోర్టులో అడుగుపెట్టిన సింధు దాదాపు గంటసేపు జరిగిన మ్యాచ్‌లో అద్భుత పోరాటపటిమ కనబరిచింది. హోరాహోరీగా సాగిన తొలి గేమ్‌లో 6–12, 11–15తో వెనుకబడినా..పుంజుకుని గెలిచింది. కానీ రెండు, మూడు గేమ్‌ల్లో ప్రత్యర్థికి దీటుగా బదులివ్వడంలో విఫలమైన సింధు మ్యాచ్ చేజార్చుకుంది.

మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి జోడీ 21–19, 21–13తో సుపక్ జొంకో, కెడ్రెన్(థాయ్‌లాండ్) జోడీని ఓడించి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. తొలి గేమ్‌ను కష్టంగా గెలిచిన సాత్విక్, చిరాగ్ జంట..మలిగేమ్‌ను అలవోకగా దక్కించుకున్నారు. సెమీస్‌లో మిన్ హ్యుక్ కాంగ్, సెయింగ్ జయె(కొరియా) జోడీతో తలపడనున్నారు.

# రాజకీయాల్లోకి షమీ!.. బీజేపీ తరఫున

## పశ్చిమబెంగాల్‌లో పోటీ చేసే చాన్స్



న్యూఢిల్లీ: భారత స్పీడ్‌స్టర్ మహమ్మద్ షమీ త్వరలో రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) తరఫున పశ్చిమబెంగాల్‌లో పోటీ చేసే చాన్స్ ఉంది.

కుడికాలి చీలమండ గాయానికి ప్రస్తుతం శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న షమీని బీజేపీ ఇటీవల సంప్రదించినట్లు తెలిసింది.

బెంగాల్‌లోని బసిర్‌హత్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా పార్టీ పెద్దలు షమీ వైపు మొగ్గుచూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల తీవ్ర దుమారం రేపిన సందేశ్‌ఖాలీ ప్రాంతం ఈ నియోజకవర్గ పరిధిలోనిదే. ఇదిలా ఉంటే షమీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని తెలిసింది. వన్డే ప్రపంచకప్ తర్వాత గాయపడ్డ షమీ..గాయంతో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌తో పాటు ఐపీఎల్‌కు పూర్తిగా దూరమైన సంగతి తెలిసిందే.

# సెంచరీ టెస్ట్‌లో చెత్త రికార్డ్.. అవాంఛిత క్లబ్‌లో టీమిండియా స్పిన్నర్..



భారత్–ఇంగ్లండ్ మధ్య 5 టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్ ధర్మశాలలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు చాలా పటిష్ట స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది.

రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు 250 పరుగులకు పైగా ఆధిక్యం సాధించింది. అనుభవజ్ఞుడైన భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ధర్మశాల టెస్టు చాలా ప్రత్యేకమైనది. అతని కెరీర్‌లో ఇది 100వ టెస్టు మ్యాచ్. భారత్ తరఫున 100 టెస్టులు ఆడిన 14వ ఆటగాడిగా నిలిచాడు. అయితే, ఈ ప్రత్యేక టెస్టులో రవిచంద్రన్ అశ్విన్ కూడా తన పేరిట ఓ చెత్త రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ ఖాతా కూడా తెరవలేకపోయాడు. దీంతో 100వ టెస్టులో డకౌట్ అయిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు.

100 టెస్టులు ఆడిన 14 మంది భారత ఆటగాళ్లు..

ఇప్పటి వరకు కేవలం 14 మంది మాత్రమే భారత్ తరఫున 100 లేదా అంతకంటే ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడారు. అశ్విన్‌తో పాటు ఛెతేశ్వర్ పుజారా, దిలీప్ వెంగ్‌సర్కార్‌లు తమ 100వ టెస్టులో ఖాతా కూడా తెరవలేకపోయారు. చెతేశ్వర్ పుజారా చివరిసారిగా ఆస్ట్రేలియాతో తన కెరీర్‌లో 100వ టెస్టు ఆడాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో పరుగులేమీ చేయకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. అలాగే, రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 31 పరుగులు చేశాడు. దిలీప్ వెంగ్‌సర్కార్ 1988లో న్యూజిలాండ్‌తో 100వ టెస్టు ఆడాడు. ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో ఎలాంటి స్కోరు చేయకుండానే వికెట్ కోల్పోయాడు.

తొలి ఇన్నింగ్స్‌లో రవిచంద్రన్ అశ్విన్ 4 వికెట్లు..

ధర్మశాల టెస్టులో అశ్విన్ బౌలింగ్ గురించి మాట్లాడితే, అతను 11.4 ఓవర్లలో 4.40 ఎకానమీ వద్ద 51 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బెన్ ఫాక్స్, టామ్ హార్ట్‌లీ, మార్క్ వుడ్, ఫాస్ట్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్‌లను ఆర్ అశ్విన్ తన బలిపశువులను చేశాడు. అశ్విన్ టెస్టుల్లో చాలా సందర్భాలలో బ్యాట్‌తో కూడా ముఖ్యమైన సహకారాన్ని అందించాడు. ఇలాంటి పరిస్థితుల్లో అతడి నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించారు. అయితే, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అశ్విన్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 100 టెస్టులు ఆడి, 141 ఇన్నింగ్స్‌ల్లో 3309 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 14 అర్ధ సెంచరీలు, 5 సెంచరీలు కూడా చేశాడు. అలాగే అశ్విన్ 188 ఇన్నింగ్స్‌ల్లో 511 వికెట్లు తీశాడు.

ఇరు జట్లు:

భారత్ (ప్లేయింగ్ 11): యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ(కెప్టెన్), శుభమన్ గిల్, దేవదత్ పడిక్కల్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్(కీపర్), రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

ఇంగ్లండ్ (ప్లేయింగ్ XI): జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్(కీపర్), టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్.

# కెప్టెన్‌గా బుమ్రా.. అసలు రోహిత్‌కు ఏమైంది..?



ఇంగ్లండ్‌పై సూపర్ సెంచరీ కొట్టిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ జట్టుకు దూరమయ్యాడు. వెన్నునొప్పితో బాధపడుతున్న హిట్‌మ్యాన్ ధర్మశాలలో మూడో రోజు ఫీల్డింగ్‌కు రాలేదు.

దాంతో, వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా టీమిండియాకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ గాయంపై బీసీసీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. 'వెన్ను నొప్పి కారణంగా రోహిత్ విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతడు మూడో రోజు మైదానంలోకి దిగలేదు' అని బీసీసీఐ తెలిపింది. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో రోహిత్ ఒకరోజు మైదానంలోకి రాకపోవడం ఇదే మొదటిసారి.

క్రిస్ గేల్ రికార్డు బ్రేక్

ధర్మశాలలో రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడి చేస్తూ శతకం బాదాడు. తద్వారా అతడు సుదీర్ఘ ఫార్మాట్‌లో 12వ శతకం నమోదు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 48వ సారి మూడంకెల స్కోర్ నమోదు చేసిన హిట్‌మ్యాన్ విండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ రికార్డు బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌లో 103 పరుగులకు ఔటైన రోహిత్.. ఓపెనర్‌గా అత్యధిక సెంచరీలు బాదిన మూడో క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్, భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్‌లు మాత్రమే రోహిత్ కంటే ముందున్నారు.

# నాలుగు పదులు.. 700 వికెట్లు.. 147 ఏండ్లలో ఒకేఒక్కడు



ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ ఏడొందల క్లబ్‌లో చేరాడు. ధర్మశాల టెస్టు లో కుల్దీప్ యాదవ్(30)ను ఔట్ చేసిన జిమ్మీ ఈ మైలురాయికి చేరువయ్యాడు. తద్వారా 147 ఏండ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. అంతేకాదు మొత్తంగా ఈ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా ఈ స్పీడ్‌స్టర్ మరో రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో ఎక్కువ వికెట్ల వీరుల జాబితాలో ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా.. ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్ వార్న్(708) వికెట్లతో రెండో స్థానంలో నిలిచాడు. భారత పర్యటనకు ఎంపికైన అండర్సన్ వైజాగ్ టెస్టు బరిలోకి దిగాడు. దాంతో, ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్ సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతి పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్ పేరిట ఉన్న 72 ఏండ్ల రికార్డును బ్రేక్ చేశాడు. అండర్సన్ టెస్టు కెరీర్ 2003లో మొదలైంది. అప్పటి నుంచి అతడు ప్రతి ఏడాది వికెట్లు తీస్తూనే ఉన్నాడు. ఇంగ్లండ్ ప్రధాన బౌలర్‌గా ఎదిగిన అండర్సన్ యాషెస్ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు.

2016లో తొలిసారి

నలభై ఏండ్ల వయసులో వరల్డ్ నంబర్ 1 అయిన రెండో బౌలర్‌గా అండర్సన్ గుర్తింపు సాధించాడు. ఆస్ట్రేలియా బౌలర్ క్లారీ గ్రిమ్మెట్ 40 ఏళ్లకు 1936లో టాప్ ర్యాంక్ అందుకున్నాడు.అండర్సన్ 2016లో మొదటిసారరి వరల్డ్ నంబర్ వన్ బౌలర్ అయ్యాడు. తన సహచరుడు స్టువార్ట్ బ్రాడ్‌ను దాటేసి అతను నంబర్ 1 ర్యాంకుకు ఎదగబాకాడు. ఆ తర్వాత అండర్సన్ 2018లో ఐదు నెలలు నంబర్ వన్ బౌలర్‌గా ఉన్నాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ అతడిని వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరాడు.

32 సార్లు 5 వికెట్లు

అండర్సన్ గత రెండు దశాబ్దాలకు పైగా ఇంగ్లండ్ పేస్ దళానికి నాయకత్వం వహిస్తున్నాడు. స్టువార్డ్ బ్రాడ్‌తో కలిసి వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. ఇన్‌స్వింగ్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టించే అండర్సన్ టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా గుర్తింపు సాధించాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 682 టెస్టు వికెట్లు ఉన్నాయి. శ్రీలంక మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ (800 వికెట్లు), ఆస్ట్రేలియా దివంగత లెగ్ స్పిన్నర్ షేన్‌వార్న్ (708 వికెట్లు) వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ లెజెండరీ బౌలర్ టెస్టుల్లో 32 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

# చేతులెత్తేసిన ఢిల్లీ.. ఒక్క పరుగు తేడాతో యూపీ విజయం..!



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్ –2024)లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడంలో ఢిల్లీ క్యాపిటల్స్ చేతులెత్తేసింది.

139 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. 19.5 ఓవర్లలోనే 137 పరుగులకు ఆలౌట్ అయింది. మెగ్ లానింగ్ 60, జెమినాహ్ రోడ్రిగ్స్ 17, షఫాలీ వర్మ 15, అలిసే క్యాప్సే 15 పరుగులు మినహా మిగతా వారెవ్వరూ క్రీజులో నిలవలేక పోయారు. యూపీ వారియర్స్ బౌలర్లలో దీప్తి శర్మ నాలుగు, గ్రేస్ హరిస్ రెండు, సైమా ఠాకూర్ రెండు, సోఫీ ఎకెల్ స్టోన్ ఒక వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 138 పరుగులు చేశారు. వారిలో దీప్తి శర్మ 59, అల్యేషా హీలీ 29, గ్రేస్ హారిస్ 14 పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు రాధా యాదవ్, టిటాస్ సాధు రెండేసి వికెట్లు, శిఖా పాండే, అరుంధతి రెడ్డి, జెస్ జొన్నాసెన్, అలెస్ క్యాప్ సే ఒక్కో వికెట్ తీశారు.

# వందో టెస్టులో డకౌట్.. చెత్త రికార్డు మూటగట్టుకున్న అశ్విన్



అంతర్జాతీయ కెరీర్‌లో వందో టెస్టు అంటే ఎవరికైనా ప్రత్యేకమే. ఈ మ్యాచ్‌లో తమ ఆట మరింత ప్రత్యేకంగా ఉండాలని ఏ క్రికెట్ అయినా కోరుకుంటాడు.కానీ భారత సీనియర్ స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ మాత్రం వందో టెస్టులో బ్యాటింగ్ చేస్తూ చెత్త రికార్డును మూటగట్టుకు న్నాడు. ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో భాగంగా తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసిన ఆష్ అన్న.. బ్యాటింగ్‌లో మాత్రం డకౌట్ అయ్యాడు. తద్వారా ఓ చెత్త రికార్డును మూటగట్టుకోవాల్సి వచ్చింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా రెండో రోజు ఆటలో.. అశ్విన్ ఐదు బంతులాడి ఒక్క పరుగు కూడా చేయకుండానే పెవిలియన్ చేరాడు. టామ్ హర్ట్లీ బౌలింగ్‌లో అశ్విన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. వందో టెస్టులో డకౌట్ అయిన ఆటగాళ్లలో అశ్విన్ మూడో ఆటగాడు కాగా అంతర్జాతీయ స్థాయిలో 8వ ప్లేయర్. ఇంటర్నేషనల్ లెవల్‌లో వందో టెస్టు ఆడుతూ సున్నా పరుగులకే ఔట్ అయినవారిలో భారత్ నుంచి ఇన్నాళ్లూ దిలీప్ వెంగ్‌సర్కార్, ఛతేశ్వర్ పుజారాలు ఉండగా తాజాగా ఆ జాబితాలో అశ్విన్ చేరాడు.

వందో టెస్టులో డకౌట్ అయిన ఆటగాళ్లు..

దిలీప్ వెంగ్‌సర్కార్ : 1988లో ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో వెంగ్‌సర్కార్ డకౌట్ అయ్యాడు.

అలెన్ బోర్డర్ (ఆసీస్) : 1991లో వెస్టిండీస్‌తో వందో టెస్టు ఆడిన ఆస్ట్రేలియా దిగ్గజం అలెన్ బోర్డర్ సున్నా పరుగులకే వెనుదిరిగాడు.

కోట్నీ వాల్ష్ (విండీస్) : ఇంగ్లండ్‌తో వందో టెస్టు ఆడిన దిగ్గజ పేసర్ కోట్నీ వాల్ష్ డకౌట్ అయ్యాడు.

మార్క్ టేలర్ (ఆసీస్) : 1998లో మార్క్ టేలర్ ఇంగ్లండ్‌తో గబ్బా వేదికగా జరిగిన మ్యాచ్‌లో పరుగులేమీ చేయకుండా నిష్క్రమించాడు.

స్టీఫెన్ ఫ్లెమింగ్ : 2006లో సెంచూరియన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ దిగ్గజం ఫ్లెమింగ్ సున్నా పరుగులకే ఔటయ్యాడు.

బ్రెండన్ మెక్‌కల్లమ్ (కివీస్): 2016లో ఆస్ట్రేలియాతో వెల్లింగ్టన్ వేదికగా జరిగినమ్యాచ్‌లో నూరో టెస్టు ఆడిన మెక్‌కల్లమ్ 0 కే పెవిలియన్ చేరాడు.

అలెస్టర్ కుక్ (ఇంగ్లండ్) : ఇంగ్లీష్ మాజీ కెప్టెన్ కుక్ కూడా వందో టెస్టులో డకౌట్ అయ్యాడు.

ఛతేశ్వర్ పుజారా : గతేడాది బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వందో టెస్టు ఆడిన పుజారా డకౌట్ అయ్యాడు.

# వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్ టోర్నీ.. ప్రిక్వార్టర్స్‌లో నిశాంత్‌దేవ్

బస్టో అర్సిజియో(ఇటలీ): వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్ టోర్నీలో భారత యువ బాక్సర్ నిశాంత్‌దేవ్..ప్రిక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లాడు. గురువారం అర్ధరాత్రి జరిగిన పురుషుల 71కిలోల బౌట్‌లో నిశాంత్ 5–0తో మెడియన్ ఎస్కర్టన్(ఇటలీ)ను మట్టికరిపించాడు. మరోవైపు పురుషుల 92 కిలోల బౌట్‌లో సంజీత్ 0–5తో ఐబెక్(కజకిస్థాన్) చేతిలో ఓటమిపాలయ్యాడు. మహిళల 66కిలోల విభాగం తొలి రౌండ్‌లో అంకుషిత బొరో 2–3తో సాన్వికో ఎమిలె (ఫ్రాన్స్) చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**